

16లో

రోడ్డు ప్రమాద బాధితులకు పీఎం రహత్ పథకంతో నగదు రహిత చికిత్స

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

రూ.1.50 లక్షల వరకు 7 రోజుల వైద్య సేవలు..

112కు సమాచారం ఇవ్వాలి



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 27, అక్టోబర్ 2026 16 పేజీలు



ప్రతి ఒక్కరికి విద్య రాజ్యాంగం కల్పించిన

హక్కు ..!

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి

2లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రతి ఒక్కరికి విద్య అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, దావా సురేష్, బీ ఆర్ ఎస్ నాయకులతో కలిసి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు విద్యా, వైద్యం అన్ని వర్గాల ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలనీ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యకు ప్రాధాన్యత ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం రెసిడెన్షియల్ స్కూల్స్ 261 గురుకులాలు ఉంటే, కేసీఆర్ అదనంగా 652 గురుకులాలు మంజూరు చేశారు.

- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ లో రిజర్వేషన్లు ఉంటాయా.. ఎత్తేస్తారా రేవంత్ పాలనలో.. మూడేళ్లలో 1000 పాఠశాలలు మూత..
- మూడేళ్లలో కొత్తగా ఒక్క రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభించలేదు..
- రేవంత్ విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారు..
- ఇంటిగ్రేటెడ్ స్కూల్ పేరిట విద్యా వ్యవస్థ కేంద్రీకృతం..
- కెసిఆర్ పాలనలో 652 కొత్త గురుకుల పాఠశాలలు..
- జిల్లాకో వైద్య కళాశాల..
- మూడేళ్లలో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మిస్తే..
- రేవంత్ రెడ్డి మూడేళ్ల పాలనలో కనీసం మర్మమతు చేయించలేదు..
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి



వైభవంగా శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి

రథోత్సవం..



2లో

మారుమోగిన గోవిందా.. గోవిందా.. నామస్మరణలు

- రథంపై స్వామివారిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు
- స్వామివారి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నాటి స్వామివారి రథోత్సవం కన్నులపండువగా, భక్తిశ్రద్ధల నడుమ సాగింది. వేలాది మంది భక్తులు హాజరై గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణాన్ని మారుమోగించారు. ఈ వైభవ రథోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, బి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

ఓటరు సవరణలో

ప్రతి అడుగూ పక్కాగా..!

- అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి
- పెండింగ్ నోటీసుల విచారణ వేగవంతం చేయాలి
- భౌతిక, ఆన్‌లైన్ రికార్డుల భద్రతపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి సమీక్ష



2లో

కరీంనగర్, ప్రభాతవార్త ప్రతినిధి: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రతి అంశాన్ని పారదర్శకంగా, పక్కాగా నమోదు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతోపాటు, ఓటర్ల పేర్ల చేర్పులు, తొలగింపులకు సంబంధించిన ఆధారాలను భద్ర పరచాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న నోటీసుల విచారణను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. సోమవారం ఎస్ఐఆర్ పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కరీంనగర్ జిల్లా నుంచి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి చిత్త మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సవరణ ప్రక్రియలోని పురోగతి, పెండింగ్ దరఖాస్తులు, నోటీసుల విచారణ, రికార్డుల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.

ఓటరు సవరణలో ప్రతి అడుగూ పక్కాగా!

అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి
పెండింగ్ నోటీసుల విచారణ వేగవంతం చేయాలి
భౌతిక, ఆన్‌లైన్ రికార్డుల భద్రతపై ప్రత్యేక దృష్టి
కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి సమీక్ష

కరీంనగర్, ప్రభాతవార్త ప్రతినిధి: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రతి అంశాన్ని పారదర్శకంగా, పక్కాగా నమోదు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతోపాటు, ఓటర్ల పేర్ల చేర్పులు, తొలగింపులకు సంబంధించిన ఆధారాలను భద్రపరచాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న నోటీసుల విచారణను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.సోమవారం ఎస్ఐఆర్ పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కరీంనగర్ జిల్లా నుంచి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి చిత్ర మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సవరణ ప్రక్రియలోని పురోగతి, పెండింగ్ దరఖాస్తులు, నోటీసుల విచారణ, రికార్డుల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.

గడువులోగా పెండింగ్ పనులు పూర్తి చేయాలి

ఎస్ఐఆర్ ప్రక్రియ ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో మిగిలిన సుమారు 4.50 లక్షల పనులను రాబోయే మూడు, నాలుగు రోజుల్లో, ఈ వారం చివరి నాటికి పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు. పెండింగ్‌లో ఉన్న నోటీసుల విచారణను త్వరితగతిన ముగించి, ప్రతి కేసును నిబంధనల ప్రకారం పరిష్కరించాలన్నారు.ఓటరు జాబితాలో పేర్లను చేర్చడం, తొలగించడం వంటి అంశాల్లో తగిన ధ్రువీకరణ పత్రాలు, ఆధారాలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ప్రక్రియకు సంబంధించి ఎవరైనా సమాచారం కోరినప్పుడు వెంటనే అందించేలా రికార్డులను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. **నవంబర్ 5లోగా దరఖాస్తుల పరిష్కారం**

ఫారం6, ఫారం7, ఫారం8 దరఖాస్తుల పరిశీలనతోపాటు పెండింగ్ పనులను నవంబర్ 5వ తేదీలోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు పరిశీలించి, సంబంధిత పత్రాలను భద్రపరచాలని తెలిపారు. ఈఆర్ఓ, బీఎల్ఓ స్థాయిల్లో రికార్డులను భౌతికంగా, ఆన్‌లైన్‌లో సక్రమంగా నిర్వహించాలన్నారు. అర్హుల పేర్లు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్ల తొలగింపు నిబంధనల ప్రకారమే



జరిగేలా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

హుజూరాబాద్‌పై ప్రత్యేక దృష్టి

హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి 202 లాజికల్ వ్యత్యాసాలు, 243 మ్యాపింగ్ కాని కేసులను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ నియోజకవర్గంలో అర్హతకు సంబంధించిన పరిశీలన అవసరమైన ఓటర్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ) స్వయంగా సంబంధిత పత్రాలను మరోసారి పరిశీలించాలని ఆదేశించారు.అర్హత లేని ఓటర్ల విభాగంలోకి వచ్చే ప్రతి కేసుకు సంబంధించి స్పష్టమైన ఆధారాలతో కూడిన కారణసహిత ఉత్తర్వులు జారీ చేయాలని సూచించారు. భవిష్యత్తులో సమాచార హక్కు చట్టం దరఖాస్తులు, రాజకీయ పార్టీల ఫిర్యాదులు వచ్చినప్పుడు సమగ్ర వివరాలు అందించేందుకు అవసరమైన ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

ఏడు రోజులుగా పెండింగ్‌లోనే..

ఏడు రోజులకుపైగా ప్రక్రియలో ఉండి ఇంకా పరిష్కారం కాని దరఖాస్తులపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఫారం6: మొత్తం 2,875 దరఖాస్తుల్లో 2,403 పెండింగ్‌లో ఉన్నాయి.ఫారం8: మొత్తం 1,666 దరఖాస్తుల్లో 1,440 పెండింగ్‌లో ఉన్నాయి.ఈ దరఖాస్తులను సహాయ ఓటర్ల నమోదు అధికారి వారీగా వర్గీకరించి, ఏ ప్రాంతంలో ఎందుకు ఆలస్యం జరుగుతోందో గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత అధికారులతో సమీక్షించి, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ఈ వారంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో, ఇప్పటివరకు స్వీకరించిన దరఖాస్తుల వివరాలు, వాటికి సంబంధించిన రసీదుల సమాచారాన్ని సిద్ధం చేసి ప్రతినిధులకు అందించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ అర్హుల ఓటు హక్కును పరిరక్షించాలని అధికారులకు స్పష్టం చేశారు.





వైభవంగా శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి రథోత్సవం

మారుమోగిన ఖిగోవిందా.. గోవిందా.. నామస్మరణలు
రథంపై స్వామివారిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు
స్వామివారి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నాటి స్వామివారి రథోత్సవం కన్నులపండువగా, భక్తిశ్రద్ధల నడుమ సాగింది. వేలాది మంది భక్తులు హాజరై గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణాన్ని మారుమోగించారు. ఉదయం 5 గంటల నుంచే భక్తులు రథంపై కొలువుదీరిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ వైభవ రథోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, బి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మారుతి, కొండూరి రవీందర్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిందం చక్రపాణి, బొల్లి రామ్మోహన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎస్పీ తీర్థప్రసాదాలు అందజేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. సాయంత్రం నిర్వహించే రథోత్సవం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా బందోబస్తు విధులలో ఉన్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు.భక్తుల రద్దీని నిరంతరం పర్యవేక్షిస్తూ, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.



ప్రతి ఒక్కరికి విద్య రాజ్యాంగం కల్పించిన హక్కు

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ లో రిజర్వేషన్లు ఉంటాయా.. ఎత్తేస్తారా
రేవంత్ పాలనలో.. మూడేళ్లలో 1000 పాఠశాలలు మూత..
మూడేళ్లలో కొత్తగా ఒక్క రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభించలేదు..
రేవంత్ విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారు..
ఇంటిగ్రేటెడ్ స్కూల్ పేరిట విద్యా వ్యవస్థ కేంద్రీకృతం..
కెసిఆర్ పాలనలో 652 కొత్త గురుకుల పాఠశాలలు.. జిల్లాకో వైద్య కళాశాల..
మూడేళ్లలో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మిస్తే..
రేవంత్ రెడ్డి మూడేళ్ల పాలనలో కనీసం మర్మమతు చేయించలేదు..
బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రతి ఒక్కరికి విద్య అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో మాజీ మంత్రివర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, దావా సురేష్, బీ ఆర్ ఎస్ నాయకులతో కలిసి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు విద్యా, వైద్యం అన్ని వర్గాల ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలనీ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యకు ప్రాధాన్యత ఇచ్చారు.ఉమ్మడి రాష్ట్రంలో కేవలం రెసిడెన్షియల్ స్కూల్స్ 261 గురుకులాలు ఉంటే, కేసీఆర్ అదనంగా 652 గురుకులాలు మంజూరు చేశారు.బీసీ రెసిడెన్షియల్ స్కూల్స్ కేవలం 19 ఉంటే అదనంగా ..262 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు..మైనారిటీ గురుకులాలు 12 ఉంటే 194, ఎస్సీ 134 ఉంటే అదనంగా 134 మంజూరు చేశారు.రెసిడెన్షియల్ పాఠశాలలను ఇంటర్మీడియట్ కళాశాలలుగా అప్గ్రేడ్ చేశారు. ప్రతి రెసిడెన్షియల్ స్కూల్ లో 640మంది అడ్మిషన్ పొందుతున్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి సంవత్సరంలో 20,880 అడ్మిషన్లు తీసుకుంటే, కేసీఆర్ నూతన రెసిడెన్షియల్ తో ఏటా 52,160 మంది విద్యను అభ్యసిస్తున్నారు.ఉమ్మడి రాష్ట్రంలో 167040 మంది విద్యనభ్యస్తే కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో 4,17,280మంది విద్యనభ్యసిస్తున్నారు. కేసీఆర్ అదనంగా 652 రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తే, విద్య శాఖకు ప్రాధాన్యత ఇస్తున్నానంటూ రేవంత్ రెడ్డి విద్యా శాఖ మంత్రిగా ఒక్క రెసిడెన్షియల్ కూడా ప్రారంభించలేదు. ఒక్క విద్యార్థికి కూడా అదనంగా సీటు కల్పించలేదు.గతంలో ఉన్న రెసిడెన్షియల్ స్కూల్ కు పక్క భవనాలు నిర్మించాల్సింది పోయి, ఇంటిగ్రేటెడ్ స్కూల్ కేవలం భవన నిర్మాణం తో వసతి కల్పించడం ఏమిటి..ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లో కొత్తగా అడ్మిషన్ పొందే అవకాశం లేదు.రాష్ట్రంలో పరిపాలన వికేంద్రీకరణ సాగుతుండగా, ఇంటిగ్రేటెడ్ పేరిట కేంద్రీకరణ చేస్తున్నారు.సింగరావుపేట, లక్ష్మీపూర్ లో ఉన్న రెసిడెన్షియల్ స్కూల్ కు భవనాలు నిర్మించండి..అన్ని రెసిడెన్షియల్ స్కూల్ లో రిజర్వేషన్ ప్రకారం అన్ని కులాల విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు..ఇంటిగ్రేటెడ్ నెపం తో రిజర్వేషన్ తొలగించే ప్రయత్నం చేస్తున్నారా..ఏం చేయాలనుకుంటున్నారు..మూడేళ్లు గడుస్తున్న ఇప్పటి వరకు ఒక్కటి కూడా ప్రారంభించలేదు.విద్యా వ్యవస్థను ఏం చేయాలనుకుంటున్నారు అని నిలదీశారు.ప్రతి సంవత్సరం ఐదు శాతం విద్యార్థుల చేరిక తగ్గిపోతుంది.. అన్ని వసతులు కల్పిస్తే ఎందుకు తగ్గుతుంది.. తెలంగాణ పబ్లిక్ స్కూల్ మండలానికి ఒకటి ఏర్పాటు చేసి,కొత్త అడ్మిషన్ తీసుకోవాలి..గతంలో కొనసాగుతున్న రెసిడెన్షియల్ స్కూల్ ను యధావిధిగా కొనసాగిస్తూ, ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేసి, కొత్తగా అడ్మిషన్స్ తీసుకోవాలి..ఎక్కడిక్కడ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తే గ్రామాలు అభివృద్ధి అవుతాయి.ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు కి విధానపరమైన విద్యా బోధన, అడ్మిషన్ ప్రక్రియ పై ఎటువంటి స్పష్టత లేదు..కేసీఆర్ విద్య వ్యవస్థను ఎంత అభివృద్ధి చేయాలో అంత చేశారు.రాష్ట్రంలో ఇబ్రహీంపట్నం ఆరుట్ల మండలంలో మోలిక వసతులు కల్పించి, కొనసాగుతున్న పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా ఏర్పాటు చేశారు.అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన కొనసాగుతుంది..ఐదేళ్ల పాలన కాలంలో ఒక్క పాఠశాలను మెరుగు పరిస్తే, మిగిలిన పాఠశాల ల సంగతి ఏమిటి..ప్రతి నివసిత ప్రాంతంలో ఒక పాఠశాల ఉండాలని విద్యా హక్కు చట్టం ప్రవేశపెడితే రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రిగా, విద్యా శాఖ మంత్రిగా మూడేళ్ల పాలనలో 1000 పాఠశాలలు మూతపడ్డాయి.. మీరు ప్రవేశపెట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల లో మోలిక సదుపాయాల కల్పన పథకం కింద చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించలేదు. ఎస్ టి రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు ఇప్పటి వరకు రెండో విడత దుస్తులు ఇవ్వలేదు.. గతంలో రెసిడెన్షియల్ స్కూల్ ఉన్న ప్రాంతాల్లోనే ఐదెకరాలు సేకరించి, భవనాలు నిర్మించాలి..ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి.. అమ్మ ఆదర్శ పాఠశాల బిల్లులు చెల్లించాలి.. గాంధీనగర్ లో స్కూల్ జగిత్యాల నియోజక వర్గానికి ముఖ్యమంత్రి ఎమ్మెల్యే కు పవర్ ఆఫ్ అటార్నీ రాసిచ్చారు కదా.. అభివృద్ధి చేయండి.కార్యక్రమంలో అయిల్నేని వెంకటేశ్వర రావు, ఆనంద్ రావు, ఆవారీ శివ కేసరి బాబు, దేవేందర్ నాయక్, కోరుకంటి రాము,శీలం ప్రవీణ్ కుమార్, గంగారెడ్డి, అయిల్నేని ఆనంద్ రావు కళ్ళపల్లి దుర్గయ్య, మున్నా, పుప్పాల అశోక్,రజనీకాంత్, జున్ను రాజేందర్,పొట్టవత్తిని సతీష్, పల్లె రవి,బాలె రవి, ధరా రమేష్ బాబు, చందా రాధా కిషన్, బారి, నక్క జీవన్, శీలం సురేందర్, శ్రీరామ్ గంగాధర్, మామిడిపల్లి మహిపాల్,వెంకట్ రెడ్డి,కట్కూరి రాజేందర్, చింతకింది నరేష్, అసిఫ్, గాజుల శ్రీనివాస్,ధర్మయ్య, గుండ మధు,అభి, ముద్దం రాజిరెడ్డి, పాల్గొన్నారు.

బాలల భద్రతకు అవగాహనే కీలకం

పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించిన న్యాయమూర్తి

వ్యక్తిగత భద్రత, అనుచిత ప్రవర్తనపై అప్రమత్తత అవసరం



గోదావరిఖని, ప్రభాతవార్త: బాలలపై లైంగిక వేధింపులను గుర్తించడం, వాటి నుంచి రక్షణ పొందే మార్గాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కీలకమని గోదావరిఖని మొదటి అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ రామగిరి స్వారిక అన్నారు. వ్యక్తిగత భద్రతపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండటంతో పాటు, అనుచిత ప్రవర్తన ఎదురైనప్పుడు వెంటనే పెద్దలకు తెలియజేయాలని సూచించారు.సుప్రీంకోర్టు, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల పిలుపు మేరకు సురక్షిత్ బచపన్ అభియాన్‌లో భాగంగా సోమవారం మార్కండేయ కాలనీలోని నారాయణ విద్యాసంస్థలో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్వారిక విద్యార్థులకు బాలల రక్షణ, వ్యక్తిగత భద్రతకు సంబంధిం చిన అంశాలను వివరించారు. పిల్లలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మధ్య తేడాను తెలుసుకోవాలని, తమకు అసౌకర్యం కలిగించే స్పర్శను గుర్తించాలని ఆమె సూచించారు. ఇంట్లోనూ, బయటా ఇతరుల ప్రవర్తన పట్ల అప్రమ త్తంగా ఉండాలని, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా లేదా వేధింపులకు గురిచేసినా మోనంగా ఉండకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాల వినియోగంలోనూ జాగ్రత్తలు పాటించాలని స్వారిక అన్నారు. విద్యాసంస్థల్లోనూ, ఇతర ప్రాంతాల్లోనూ బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించే ఘటనలను నిర్లక్ష్యం చేయకూడదని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రజిత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్మూరి అమరేందర్‌రావు, న్యాయవాదులు చందాల శైలజ, ఎండీ ఉమర్, రాజ్యలక్ష్మి, వన్‌టౌన్ మహిళా ఎస్ఐ కె.అనూష, కోర్టు సూపరింటెండెంట్ అసరి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు చేస్తే చట్టపరంగా ఎదుర్కొంటాం

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ పోచమ్మ గుడి వద్ద ప్రమాణానికి సిద్ధమని సవాల్



పెద్దపల్లి, ప్రభాతవార్త: తమపై చేస్తున్న ఆరోపణలను నిరూపించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు ఆడవు వెంకటేశ్, కుమ్మరి తిరుమల్ ఆరోపణలు నిజమని నిరూపించేందుకు పోచమ్మ గుడి వద్ద ప్రమాణం చేయడానికి తాము సిద్ధమని, వారు కూడా అక్కడికి రావాలని సవాల్ చేశారు. సోమవారం పెద్దపల్లి ఐటీఐ కళాశాల మైదానంలో మోదుంపల్లి శ్రవణ్, కుమ్మరి నవీన్‌లతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ఓటమిని తట్టుకోలేకే తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత ఆరోపణలకు దిగడం తగదన్నారు. 2012 నుంచి సీపీఎంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నానని అశోక్ తెలిపారు. తనకు జీఎస్టీ రిజిస్టర్డ్ ఎస్ఆర్ఏ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఉందని, హైదరాబాద్‌లోనూ బ్రాంచ్ నడుపుతున్నానని చెప్పారు. కంపెనీ ద్వారా ముగ్గురికి ఉద్యోగాలు కల్పించి, వారి జీతాలను తన సొంత నిధులతో చెల్లిస్తున్నానన్నారు. ఇతరులు బైకులు, ఇళ్లు కొనిచ్చారన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ఆ ఆరోపణలు నిరూపిస్తే తన ఇంటిని తానే కూల్చుకుంటానని పేర్కొన్నారు. తమ ఆస్తులు, వాహనాలు, వ్యాపారాలు స్వయంకృషితో సంపాదించుకున్నవేనని వివరించారు. గంజాయి సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలను తోసిపుచ్చుతూ, ఆధారాలుంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవచ్చని అన్నారు. రాఘవాపురంలో గంజాయి నిర్మూలన కోసం తామే పోలీసులను కలిసి విజ్ఞప్తి చేశామని తెలిపారు. గ్రామపంచాయతీలో సీసీటీవీ కెమెరాలను కార్యదర్శి సమక్షంలో తొలగించారని, ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలకు ఆధారాలు లేవన్నారు. మట్టి సీజ్ చేసి అధికారులు జరిమానా విధించిన అంశానికి తమను బాధ్యులను చేయడం ఎలా సమంజసమని ప్రశ్నించారు. పోలీస్ స్టేషన్ పరిసరాల్లో జరిగిన ఘర్షణలు, ఎస్సీ, ఎస్టీ కేసుల విషయంలో తాము ఎవరిపైనా దాడి చేయలేదని, తమపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తే నిజాలు తెలుస్తాయని పేర్కొన్నారు. తమపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని, ఆరోపణలు నిరూపించలేకపోతే చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కుమ్మరి నవీన్, కల్లెపల్లి అశోక్, మోదుంపల్లి శ్రవణ్ పాల్గొన్నారు.



కూల్చివేతల పరంపర..
57వ డివిజన్‌లో ఆందోళన

అడ్డగుంటపల్లిలో మళ్లీ మొదలైన తొలగింపులు

గోదావరిఖని, ప్రభాతవార్త: రహదారుల విస్తరణ.. జంక్షన్ల అభివృద్ధి.. వెరసి భవనాల కూల్చివేతలు. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఈ పరిణామాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. పోచమ్మ మైదాన్ ప్రాంతంలో గత సెప్టెంబరు 9న చేపట్టిన తొలగింపు చర్యలు ముగిసిన తర్వాత, నెల రోజుల విరామంతో అడ్డగుంటపల్లిలో అధికారులు మళ్లీ రంగంలోకి దిగారు. 57వ డివిజన్‌లో వారం వ్యవధిలోనే రెండు భవనాలపై చర్యలు చోటుచేసుకోవడంతో తదుపరి వంతు ఎవరికి అన్న ప్రశ్న స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది.అడ్డగుంటపల్లిలోని అబ్దుల్ కలాం విగ్రహం జంక్షన్ సమీపంలో రహదారి పక్కన ఉన్న ఓ భవనాన్ని కూల్చివేసేందుకు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు సోమవారం రెండు ఎక్స్కవేటర్లతో చర్యలు చేపట్టారు. రహదారి విస్తరణకు అవసరమైన సెట్‌బ్యాక్ లేకుండా నిర్మాణం చేపట్టిన భవన యజమానులకు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో తొలగింపునకు ఉపక్రమించినట్లు సిబ్బంది తెలిపారు.ఇదే డివిజన్‌లోని ఎన్టీఆర్ నగర్‌లో వారం రోజుల క్రితం రహదారికి 30 అడుగుల సెట్‌బ్యాక్ ఉండాలన్న అంశంపై ఓ భవనం కూల్చివేత సందర్భంగా ఉద్రిక్తత నెలకొంది. నంబరు లేని జేసీబీలతో కూల్చివేత చేపట్టారనే అంశం అప్పట్లో చర్చకు దారితీసింది. ఆ ఘటన మరువకముందే అడ్డగుంటపల్లిలో మరో భవనంపై అధికారులు చర్యలు చేపట్టడం గమనార్హం.జంక్షన్ అభివృద్ధి, రహదారుల విస్తరణ కోసం భవనాలకు నోటీసులు ఇచ్చి, ఆ తర్వాత కూల్చివేతలు చేపడుతున్నారని కొందరు స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే, ఏయే ప్రాంతాల్లో విస్తరణ పనులు చేపట్టనున్నారు? ఎంతమంది భవన యజమానులపై ప్రభావం పడనుంది? అనే వివరాలపై స్పష్టత రావాల్సి ఉంది. తాజా చర్యలు అడ్డగుంటపల్లికే పరిమితమవుతాయా? ఇతర ప్రాంతాలకూ విస్తరిస్తాయా? అన్న ఉత్కంఠ నెలకొంది.

ఓటరు జాబితా
సవరణలో పారదర్శకత తప్పనిసరి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

నవంబర్ 5లోగా దరఖాస్తుల పరిష్కారానికి ఆదేశాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ప్రతి నమోదు, తొలగింపునకు సరైన ధ్రువీకరణ పత్రాలు, ఆధారాలు ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల కలెక్టర్లతో సమీక్షిస్తూ, ఎస్ ఐ ఆర్‌కు సంబంధించిన రికార్డులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. మిగిలిన 4.50 లక్షల పనులను ఈ వారం చివరి నాటికి పూర్తి చేయాలని, పెండింగ్ నోటీసుల విచారణను వేగవంతం చేయాలని తెలిపారు. అనర్హమైనవిగా గుర్తించిన 50 వేల దరఖాస్తుల్లో 44 వేల ప్రక్రియ తుది దశకు చేరిందని పేర్కొన్నారు. అనర్హతకు సంబంధించిన ఆధారాలను రాజకీయ పార్టీలు, ఆర్ టీఐ దరఖాస్తుదారులు కోరినప్పుడు అందుబాటులో ఉంచాలన్నారు. ఫారం6, 7, 8 దరఖాస్తులను నవంబర్ 5లోగా పరిష్కరించాలని, ఈఆర్ఓ, బీఎల్ఓ స్థాయిల్లో భౌతిక, ఆన్‌లైన్ రికార్డులను భద్రపరచాలని ఆదేశించారు. సమావేశంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ శ్రీరాములు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు

రైలు కిందపడి
వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు మృతి



మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండల పరిధిలోని రైల్వే పట్టాలపై సోమవారం వేర్వేరు చోట్ల ఇద్దరు వ్యక్తుల మృతదేహాలు లభించడం కల కలం రేపింది, ఇద్దరు వ్యక్తుల మరణాల పై కచ్చితంగా కారణాలు తెలియ లేదు, అయితే ఒకే రోజు రైల్వే పట్టాలపై రెండు శవాలు కనిపించడం, ఇది ప్రమాదమా లేక ఆత్మహత్యనా తెలియాల్సి ఉంది, అయితే ఇందులో కొండగట్టు సమీపంలో జరిగిన ఘటనలో వ్యక్తి కరీంనగర్ కు చెందిన కరుణాకర్ గా భావిస్తున్నారు,మరో వ్యక్తి పోతారం సమీపంలో రైల్వే పట్టాలపై మృతదేహ్నో లభించగా ఇతను నూక పెళ్లి కి చెందిన వ్యక్తిగా అనుమానిస్తున్నారు, కాగా సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చెల్లాచెదురైన మృతదేహాలను జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు, ఇదిలా ఉండగా జరిగిన రెండు సంఘటనలో రైలు ప్రమాదంలో మృతి చెందారా? లేక ఆత్మహత్యకు పాల్పడ్డారా? విషయం పై పోలీసులు విచారణ జరుపుతున్నారు,

కన్నుల పండువగా శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి 8వ గిరి ప్రదక్షిణ

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం పెద్దాపూర్ శివారులోని శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వద్ద పౌర్ణమి సందర్భంగా ఎనిమిదవ గిరి ప్రదక్షిణ నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,కన్నుల పండువగా అత్యంత భక్తి శ్రద్ధలతో గిరి ప్రదక్షిణ నిర్వహించి,శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ని దర్శించి కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సురేష్ ఆత్మారామ్ మహారాజ్ స్వామి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్,అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు,తేలుకుంట సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, కీచులాటపల్లి సర్పంచ్ తిరుపతి యాదవ్,బిజెపి రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి,రేవతి రావు,వార్డు సభ్యులు,కల్లేపల్లి స్వామి,మాజీ మార్కెట్ చైర్మన్ పాశకుల అనిల్, తోట వెంకయ్య,ఉయ్యాల వెంకటేష్ గౌడ్,గుండు చంద్రమోళి,కంకణాల శ్రీనివాస్,దాడి నాగరాజు,హనుమాన్ భక్త భజన మండలి అధ్యక్షులు బుర్ర నర్సయ్య గౌడ్,ఆలయ ఈవో ప్రభాకర్,ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు,శ్రీనివాసాచార్యులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వయో వృద్ధులను విస్మరిస్తే జైలుకే

కోరుట్ల, ప్రభాతవార్త :

వయో వృద్ధులైన కన్న తల్లి దండ్రులను నిరాధరణకు గురిచేసే కొడుకులు, కూతుర్లు, కోడళ్ళు చట్టం ప్రకారం జైలు శిక్ష పడే వీలుందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ హెచ్చరించారు. కోరుట్ల డివిజన్ లోని కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి డివిజన్ల మండలాలకు చెందిన నిరాధరణకు గురవుతున్న వృద్ధ తల్లి దండ్రుల ఫిర్యాదులపై వారి కొడుకులు, కూతుర్లు, కోడళ్ళను సోమవారం కోరుట్ల సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పి. హన్మంత్ రెడ్డి,పబ్బా శివానందం, లక్ష్మి నారాయణ, లు కౌన్సిలింగ్ నిర్వహించారు. వృద్ధుల చట్టం శిక్షలను, వారు తల్లి దండ్రుల నుంచి పొందిన ఆస్తులు తిరిగి వారి పేరిట మార్చే వీలుందని వివరిస్తూ కౌన్సిలింగ్ చేయడంతో వారు స్పందించి తమ తల్లి దండ్రులను పోషణ, రక్షణ బాగోగులు మా భాద్యతేనని అఫిడవిట్స్ సమర్పించి వెంట తీసుకెళ్లారు. తమకు భోజన సౌకర్యం కల్పించి సమస్యలు పరిష్కరించిన



సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కు ఆ వృద్ధ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, ఉపాధ్యక్షులు ఎం. డి. సైఫోద్దీన్, కోశాధికారి ఎన్. లక్ష్మినారాయణ, గుంటుక సాంబ మూర్తి, అల్లూరి బాపు రెడ్డి, వెంకటేశ్వర రావు, పీసరి అశోక్,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ పోటీలకు ఎంపికైన కేరళ హైస్కూల్ విద్యార్థులు

కోరుట్ల, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలో నిర్వహిస్తున్న ఎస్జీఎఫ్ క్రీడా పోటీలలో స్థానిక కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయిలో ప్రథమ స్థానాలు సాధించారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. పాఠశాలకు చెందిన అబ్దుల్ ముజిల్ అండర్17 కరాటే విభాగంలో 66 కేజీల వెయిట్ కేటగిరీలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. కారుణ్యదీప్ అండర్ 17 పరుగు పందెం 200మీటర్ల విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సంపాదించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అబ్దుల్ రెహమాన్ అండర్14 పరుగు పందెం విభాగంలో 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల పోటీలలో ప్రథమ స్థానాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అఫీరాఖానమ్ అండర్ 17 కరాటే కుమిటే విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సంపాదించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయింది. ఈ సందర్భంగా విద్యార్థుల విజయంపై పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ బారీ, ప్రిన్సిపల్ సెలెన్ బారి, చైర్మన్ ఎం.ఏ.హాది హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్రస్థాయి పోటీలలో కూడా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ. బారి, ప్రిన్సిపల్ శ్రీమతి సెలన్ బారీ, చైర్మన్ ఎం.ఏ.హాది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

వాటర్ డిస్పెన్సర్ అందజేత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



లయన్ పడాల నారాయణ గౌడ్ గారి జన్మదిన సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో ఎసుకొనిగుట్ట పల్లె దవాఖానకు వాటర్ డిస్పెన్సర్‌ను అందజేశారు. సమాజ సేవలో భాగంగా దవాఖానకు వచ్చే రోగులకు, వారి సహాయకులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పుట్టిన రోజులను సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షులు గుంటుక మహేశ్, కార్యదర్శి బేజ్జంకి శ్రీనివాస్ రావు, పడాల నారాయణ గౌడ్, పుప్పాల ప్రభాకర్, అన్నం అనిల్, నల్ల గంగాధర్, గంగుల రాజశేఖర్, చెన్న శ్రీనివాస్ కుమార్, కుడెల రాజేంద్ర ప్రసాద్, బండ రాజవీర్, వి. రాజేశ్వర్ రావు, బెల్లాల సత్యనారాయణ, కుంట తిరుమల, రాజగౌడ్, ఉహాకోలా వినోద్, శ్రీధర్, గణేష్, అజయ్, అబీద్, తిప్పిరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీకి తెలంగాణ గళం వినిపిద్దాం

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల నిర్మల రెడ్డి





జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: నవంబర్ 1న ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరగనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, చింతల నిర్మల రెడ్డి, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు ఎన్నం కిషన్ రెడ్డి లు ప్రకటనలో పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నిర్మలరెడ్డి, కిషన్ రెడ్డిలు మాట్లాడుతూ వందేళ్ళ క్రితం బ్రిటిషర్లకు వ్యతిరేకంగా సైమన్ గో బ్యాక్ అని నినదించామని, ఇప్పుడు దేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని తాకట్టు పెడుతున్న బ్రిటిష్ జనతా పార్టీ (బీజేపీ)కి, ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని ఓట్ల చోరీకి పాల్పడుతున్న సర్ (జ్ఞానేష్) గో బ్యాక్ అని నినదించేందుకు దేశ రాజధాని ఢిల్లీకి వెళ్తున్నామన్నారు.దేశ రాజధానిలో తెలంగాణ గళం, బలం చూపిద్దామని, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.నవంబర్ 1న జరిగే ఈ బహిరంగ సభకు తెలంగాణ నుండి వేలాదిగా తరలివచ్చి కాంగ్రెస్ పార్టీ బలాన్ని చాటాలని నిర్మలా రెడ్డి, కిషన్ రెడ్డి లు పిలుపునిచ్చారు.

గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

కోరుట్ల వార్త



శ్రీ వెంకటేశ్వర ఆలయంలో గరుడసేవ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర ఆలయంలో పౌర్ణమి సందర్భంగా గరుడసేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బిర్నంది నరసింహచారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి పల్లకిలో పురవీధుల గుండా ఊరేగించగా, మహిళలు మంగళహారతిలో ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యతిరాజం నరసయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, రాములు, గంగాధర్, విజయ్, పద్మ, దేవాదాయ, ధర్మాదాయ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ రాజమొగిలి, ఎండోమెంట్ ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ భోగ రవికుమార్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

ప్రజావాణిలో 2 దరఖాస్తులు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



కోరుట్ల డివిజన్ స్థాయిలో ప్రజావాణిలో 2 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి యల్. జీవాకర్ రెడ్డి మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్ లోని పలు మండలాల నుండి ప్రజల సమస్యలు విన్నవించు కోడానికి ప్రజావాణికి వచ్చారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదు లపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఎన్ హెచ్63 రహదారిపై డివైడర్ ఏర్పాటు చేయాలి

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలకేంద్రం లోని ఎన్ హెచ్ 63 జాతీయ రహదారిపై డివైడరులు ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణి లో కలెక్టర్ కి గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. గ్రామ పరిధిలోని జాతీయ రహదారిపై డివైడర్ లేకపోవడంతో వాహనాలు అధిక వేగంతో రాకపోకలు సాగిస్తున్నాయని, దీంతో రహదారిని దాటే సమయంలో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. వాహనాల రద్దీ కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, పాదచారుల భద్రతకు ముప్పు ఏర్పడుతోందని పేర్కొన్నారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులతో రహదారిని పరిశీలింపజేసి, అవసరమైన చోట డివైడర్ ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. పాదచారులు సురక్షితంగా రహదారిని దాటేందుకు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.

విద్య, వైద్య రంగాల్లో పేదలకు మెరుగైన సేవలే ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి రూ.70 కోట్లు.. యువతకు ఉద్యోగ శిక్షణ

పెద్దపల్లి, ప్రభాతవార్త: పేద ప్రజలు విద్య, వైద్య సేవల కోసం ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం పెద్దపల్లిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.27 లక్షలతో చేపట్టిన అదనపు తరగతి గదుల రెనోవేషన్ పనులను, రూ.25 లక్షలతో ఏర్పాటు చేసిన టాస్క్ ప్రాంతీయ కేంద్రాన్ని ప్రారంభించారు. యువతకు మార్కెట్ అవసరాలకు సరిపోయే నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందని, దాని ద్వారా సాధించిన పురోగతిపై వారం రోజుల్లో శ్వేతపత్రం విడుదల చేస్తామని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో విద్యా మౌలిక సదుపాయాల కోసం సుమారు రూ.70 కోట్లు, పెద్దపల్లి మండలంలో రూ.14 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యాసంస్థలకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శిస్తూ, ఈ విద్యా సంవత్సరంలో ప్రైవేట్ పాఠశాలల నుంచి సుమారు 600 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించామని, కలెక్టర్ కోయ శ్రీహర్ష తీసుకున్న చర్యలతో జిల్లా విద్యా ఫలితాలు 32వ స్థానం నుంచి 8వ స్థానానికి చేరాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హరే రామ ట్రస్ట్ సహకారంతో ఏటా సుమారు రూ.800 కోట్ల వ్యయంతో అల్పాహార పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, వారి ప్రవర్తనను గమనించాలని అధ్యాపకులకు సూచించారు.



కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తూ విద్యా ప్రమాణాలు, పరీక్షా ఫలితాల పెంపుపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీపడేలా నైపుణ్యాలు సాధించాలని సూచించారు. టాస్క్ కేంద్రం ద్వారా గత ఏడాదిన్నరలో సుమారు 2,600 మంది యువతకు ఉద్యోగాలు కల్పించామని, ఉద్యోగాల్లో చేరిన వారి కొనసాగింపు, వేతనాల చెల్లింపుపై మూడు నెలల పాటు ఫాలోఅప్ చేస్తున్నామని వివరించారు. మహిళలు ఇంటి నుంచే పని చేసి ఆదాయం సంపాదించేందుకు అవసరమైన నైపుణ్యాలు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డి.కల్పన, కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల తొలగింపు అనైతిక చర్య...

కాళేశ్వరం నీళ్ల లెక్కలు చెప్పే దమ్ముందా?

కేంద్రం కనుసన్నల్లో ఎన్నికల కమిషన్ పనిచేస్తోంది

రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు విమర్శలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: ఓటు అనేది దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల తొలగింపు అనైతిక చర్య అని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో ఎన్నికల కమిషన్ పనిచేస్తోందని ఆరోపించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 13 నియోజకవర్గాలకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎంతమేర సాగునీరు అందించారో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లి సమీపంలోని ఆర్ఆర్ గార్డెన్స్‌లో ఏఐసీసీ పిలుపు మేరకు నిర్వహించిన ‘ఓట్ బచావో-దేశ్ బచావో’ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ఐఆర్ కార్యక్రమ ఏఐసీసీ పరిశీలకుడు ఎస్. శరత్, టీపీసీసీ పరిశీలకుడు కూన శ్రీశైలం గౌడ్, డీసీసీ అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌తో కలిసి విజయరమణ రావు మాట్లాడారు.ఓట్ల తొలగింపుపై అభ్యంతరంతెలంగాణలో 73 లక్షల ఓట్లను అక్రమంగా తొలగించారని విజయరమణ రావు ఆరోపించారు. ఓటు హక్కును తొలగించే అధికారం ఎవరికీ లేదని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా వ్యవహరించాలని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రశ్నలుబీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోగా, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో లీకేజీలు తలెత్తాయని విమర్శించారు. నాణ్యత లోపాల కారణంగానే ప్రాజెక్టు నిర్మాణంపై ప్రశ్నలు తలెత్తాయని అన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు బ్యారేజీల భద్రతపై పరీక్షలు, మరమ్మతుల ప్రక్రియ కొనసాగుతోందని, వచ్చే జూన్ నాటికి పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.హైదరాబాద్ లేదా కరీంనగర్‌లో మీడియా సమావేశం నిర్వహించి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి కాళేశ్వరం ద్వారా ఎంత నీరు అందించారో వివరించాలని సవాల్ విసిరారు. మంథని, ఎల్లంపల్లి, నంది మేడారం ప్రాంతాల్లో నీటి నిల్వలు, సాగునీటి పంపిణీపై కూడా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాకు ప్రయోజనం కల్పించకుండా ఇతర ప్రాంతాలకు నీటిని తరలించారంటూ బీఆర్ఎస్ నాయకత్వంపై విమర్శలు చేశారు.కాంగ్రెస్ హయాంలోనే కీలక సాగునీటి ప్రాజెక్టులుఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 6 లక్షల ఎకరాలకు ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వాల పాత్ర ఉందని విజయరమణ రావు పేర్కొన్నారు. కడెం, ఎల్లంపల్లి, శ్రీపాద ఎల్లంపల్లి, లోయర్ మానేరు డ్యాం, మంజీరా, వరద కాలువ వంటి ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వాలే నిర్మించాయని తెలిపారు. ఎల్లంపల్లి పైప్‌లైన్‌ను 2013లో పూర్తి చేసి హైదరాబాద్‌కు 5 టీఎంసీల నీరు



అందించే ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈ సమావేశంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు మినుపాల ప్రకాష్ రావు, గడ్డం తిరుపతి, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ జెడ్పీటీసీ రామ్మూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కార్పొరేటర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ. 4 కోట్ల 82 లక్షలతో డబుల్ రోడ్డు నిర్మాణం కోసం పనులు ప్రారంభం..

జూలపల్లి అభివృద్ధి కోసం నిరంతరం కృషి....

రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు..

జూలపల్లి,ప్రభాతవార్త: పెద్దపల్లి నియోజకవర్గం జూలపల్లి మండల కేంద్రం నుండి కమ్మర్ ఖాన్ పేట గ్రామం వరకు నూతన డబుల్ రోడ్డు నిర్మాణం కోసం రూ.4 కోట్ల 82 లక్షల రూపాయల నిధులతో పనులు ప్రారంభించారు.అనంతరం శ్రీ.రేణుక ఎల్లమ్మతల్లి ఆలయం చుట్టూ ప్రహరీగోడ నిర్మాణం కోసం ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ... జూలపల్లి మండల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అలాగే మండల కేంద్రంలో 3 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజిలు,కంపౌండ్ వాల్స్,మహిళా, కుల సంఘ భావనలు పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు.అలాగే 5 కోట్లతో జూలపల్లి నుండి చొప్పదండి బ్రిజ్ నిర్మాణం అలాగే త్వరలో మరో 15 కోట్లతో జూలపల్లి మండల కేంద్రంలో బీటి డబల్ రోడ్డు నిర్మాణం సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు,అలాగే 32 కోట్లతో జూలపల్లి నుండి వెంకట్రావుపల్లి వరకు బీటి డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాఠకుల అనూష,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొమ్మ పోశాలు,పిఎసిఎస్ చైర్మన్ లు లోక జలపతి రెడ్డి, పుల్లూరి వేణుగోపాల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్,ఎంపీడీవో పద్మజ,ఏపీఎం సుధాకర్, ఆర్ ఐ మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి స్వామి,సిరికొండ కొమురయ్య,ఈర్ల స్వామి, శ్రీనివాస్,అంజయ్య,కాంగ్రెస్ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు





పోలీస్ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఓపెన్ హౌస్ లక్ష్యం

గోదావరిఖని 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి

పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా ఇండో అమెరికన్ స్కూల్ విద్యార్థులకు కార్యక్రమం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు పోలీస్ శాఖ విధులు, సేవలపై అవగాహన కల్పించేందుకు ఓపెన్ హౌస్ నిర్వహించామని గోదావరిఖని 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. సోమవారం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇండోఅమెరికన్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు పోలీస్ శాఖలో ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డయల్112, షీ టీమ్స్, సైబర్ క్రైమ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే నష్టాలను వివరించామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ సెంటర్, స్టేషన్ రైటర్, వి.హెచ్.ఎఫ్. సెట్, టెలికాన్ఫరెన్స్, ఆన్‌లైన్ ఎఫఐఆర్, పార్ట్ మ్యాప్, ఆయుధాల భద్రత గది, సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్ పనితీరును విద్యార్థులకు పరిచయం చేశామని చెప్పారు. ఫింగర్‌ప్రింట్ టెక్నాలజీ, ఆధునిక దర్యాప్తు విధానాలు, ఫ్రెండ్లీ పోలీసింగ్, నేరాల నివారణలో పోలీసుల పాత్రను వివరించామని పేర్కొన్నారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, మోటార్ వాహన చట్టాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించామని తెలిపారు. ఏదైనా నేరం లేదా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమీప పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని వివరించామని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్సైలు అనూష, రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



బాధితుల సమస్యల పరిష్కారమే పోలీసుల ప్రధాన బాధ్యత

పెద్దపల్లి టౌన్ ఎస్ ఐ గుమ్ముల రాజశేఖర్

పెద్దపల్లి, ప్రభాతవార్త: పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలపై తగిన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంపొందించవచ్చని పెద్దపల్లి టౌన్ ఎస్ ఐ గుమ్ముల రాజశేఖర్ అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరును వివరించారు. సమాజంలో పోలీసుల పట్ల గౌరవం పెరగాలంటే ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహ రించడం, బాధితులకు భరోసా కల్పించడం ముఖ్యమని వివరించారు. పోలీసుల విధులు, బాధ్యతలను విద్యార్థులు తెలుసుకునేందుకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరులకు ఘన నివాళి

జూలపల్లి,ప్రభాతవార్త: పోలీసు అమరవీరుల దినోత్సవ సందర్భంగా అక్టోబర్ 21 నుండి పోలీసుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసులు కొవ్వొత్తుల ర్యాలీ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై బి. మల్లేశం మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో ఎందరో ప్రాణ త్యాగం చేశారు.వారిని స్మరించుకుంటూ సోమవారం జూలపల్లి మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనూష,ఉప సర్పంచ్ కొప్పుల మహేష్,పిఎసిఎస్ చైర్మన్ లోక జలపతి రెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.



పోక్సో చట్టం పై అవగాహన తో నష్టాలను నివారించుకోవచ్చు

సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్

.మెట్ పల్లి టౌన్, ప్రభాత వార్త

:పోక్సో చట్టం పై అవగాహనతోనే అనేక నష్టాల్ని నివారించుకోవచ్చని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి ఆర్. అజయ్ కుమార్ అన్నారు. మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో సోమవారం సురక్షి త బచ్ పన్ అభియాన్ స్కీమ్ కింద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18 ఏళ్ల లోపు వయసున్న ప్రతి విద్యార్థిని, విద్యార్థులు పొక్సో చట్టం యొక్క నియమాలు, నిబందనలు తెలుసుకోవాలని సూచించారు. అమ్మాయిలు కావచ్చు, అబ్బాయిలు కావచ్చు వారు ఎదుర్కొనే లైంగిక వేధింపుల గూర్చి రహస్యంగా దాచుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితి లో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి కూడా ఫిర్యాదు చేయొచ్చని



సూచించారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, న్యాయవాదులు జేడి సుధాకర్, డా.తుల రాజేందర్, సామ అనిరుద్, బాస రాములు, ప్రధాన ఉపాధ్యాయులు రామానుజం, ఉపాధ్యాయులు మధుచందర్ ఉన్నారు.

రైతు డిక్లేరేషన్ కై ప్రజావాణి లో పిర్యాదు

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం రైతు డిక్లరేషన్ ప్రకటించాలని మండలంలోని వెల్లుల గ్రామానికి చెందిన రైతు మారు మురళీధర్ రెడ్డి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం ఎంపిడివో మహేందర్ రెడ్డి కి పిర్యాదు చేసాడు. ఈసందర్భంగా రైతు మాట్లాడుతూ..వరంగల్ డిక్లరేషన్ గురించి ప్రభుత్వం రైతులకు ఏమి చెప్తారో,రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.కరువు అనేది కేవలం రైతులకు మాత్రమేనా..సీఎం ఆఫీస్ నుండి మొదలుకొని కలెక్టర్ ఆఫీసులో గాని అన్ని డిపార్ట్మెంట్ల ఆఫీసులలో ముందు ఏసీలు,ఫ్యాన్లు నడపబోమని రైతులకు డిక్లరేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రజాపాలన అని చెప్పడమే కాదు రైతులపై ఏమాత్రం ప్రేమ ఉన్న వరంగల్ డిక్లరేషన్ లో ఏవైతే హామీలు ఇచ్చారో అవి పూర్తిగా నెరవేర్చాలని పిర్యాదు లో కోరినట్లు పేర్కొన్నారు.

గోదావరి పుష్కరాల బైపాస్ రోడ్డుకు రూ.3 కోట్ల నిధులు మంజూరు

మల్లాపూర్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని మల్లాపూర్ మండలం వాల్గొండ గ్రామంలోని గోదావరి పుష్కర ఘాటుకు వెళ్లే నూతన బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు మంజూరయ్యాయి. నిధుల మంజూరుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, పీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావులకు గ్రామ సర్పంచ్ తోపారపు వసంతతో పాటు పలువురు నాయకులు సోమవారం కృతజ్ఞతలు తెలిపారు.పుష్కరాల సమయంలో భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా బైపాస్ రోడ్డు నిర్మాణం దోహదపడుతుందని, గ్రామంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తండా సర్పంచ్ సురేష్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు జమాల్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేందర్, నాయకులు గంగాధర్, ప్రభాకర్, కిరణ్, రవి, శీలం రవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ నగర్ గ్రామానికి దారి సౌకర్యం కల్పించాలి

కలెక్టర్ కు గ్రామ సర్పంచ్ వినతి..

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండలంలోని శ్రీనివాస్ నగర్ గ్రామంలో ఎన్ హెచ్ 563 జాతీయ రహదారితో రైతులు, గ్రామస్తులు రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుందని దారి సౌకర్యం కల్పించాలని సోమవారం జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు గ్రామ సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. శ్రీనివాస్ నగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎన్ హెచ్ 563 జాతీయ రహదారితో గ్రామస్తులు, రైతులు, వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లాలంటే సుమారుగా రెండు కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సిన ఇబ్బంది ఏర్పడుతుందని తెలిపారు. గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సమస్య పరిష్కారం కోసం దారి ఏర్పాటు చేపట్టాలని వినతి పత్రం ద్వారా జిల్లా కలెక్టర్ కు సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ కోరారు.

శ్రీ చైతన్యలో ఓరియంటేషన్ ప్రోగ్రాం

తిమ్మాపూర్, ప్రభాత వార్త



:విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే శ్రీ చైతన్య కళాశాల లక్ష్యమని కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీ లోని శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో ఫాం బి ,ఫాం డి మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి హాజరయ్యారు. కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థులు, తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం స్వాగతం పలికింది. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. ఫార్మసీ కోర్సు ప్రాముఖ్యత, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు, కళాశాలలో ఉన్న ల్యాబ్ , లైబ్రరీ సౌకర్యాలు, క్రమశిక్షణ నియమాల వివరించారు. ఫార్మసీ విద్య ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన బాధ్యత అని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. తమ కళాశాలలో విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. శ్రీచైతన్య విద్యార్థులు చైతన్య వంతులుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కర్ర నరెందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రామ నర్సింహా రెడ్డి, హెచ్ఓడి డాక్టర్ రవిందర్ రెడ్డి, డాక్టర్ చంద్రమోళి, మిడియా కో ఆర్డినేటర్ గొంటి రమేష్, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు

మానసిక ఆందోళన తో ఉరేసుకొని వ్యక్తి మృతి

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండల కేంద్రంలో మల్లం బాలయ్య (60) అనే వ్యక్తి ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటనపై చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుడు మల్లం బాలయ్య మండల కేంద్రానికి చెందిన వారు కాగా ఆయన తన ఇంట్లో ఫ్యాన్ హుక్‌కు ప్లాస్టిక్ తాడుతో ఉరివేసుకుని మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.మృతుడి కుమారుడు మల్లం అంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి జగదీశ్వర్ తెలిపారు.మృతుడు మానసిక ఆందోళనతో తరుచుగా బాధపడుతూ ఈ ఘటనకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొనబడింది.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టారు.

ఖాదర్ గూడెంలో వ్యక్తి ఆత్మహత్య.

. మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండలంలోని ఖాదర్ గూడెం గ్రామంలో ఉప్పరి శేఖర్ (40) అనే లారీ డ్రైవర్ కుటుంబ సమస్యలు తాళలేక, మనస్థాపానికి గురై ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నట్లు సోమవారం తెలిపారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖాదర్ గూడెం గ్రామానికి చెందిన ఉప్పరి శేఖర్ కు గత కొంతకాలంగా కుటుంబ సమస్యలతో బాధపడుతూ మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఊరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ శ్రీలత తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

మెట్‌పల్లి వార్త



వెంకట్రావు పేటలో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

మల్లాపూర్ ప్రభాతవార్త,:



మల్లాపూర్ మండలం వెంకట్రావుపేట గ్రామంలో సోమవారం రోజున అంగరంగ వైభవంగా వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించారు. అన్ని బోయ వాల్మికి కుల సంఘాలు ఏకతాటికీ వచ్చి. అత్యంత ఘనము గా ఊరేగింపు , అభిషేకం కుంకుమర్చానా చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమం లో సర్పంచ్ రాష్ట్ర నాయకులు సుంచుల నరసయ్య, మల్లయ్య, కనుముల వెంకటేష్ ఉప సర్పంచ్ తోట గంగా రెడ్డి, బోయ సంఘాల పెద్దమనుషులు బొంతల వెంకటి, కనుముల కార్తీక్, బోగే స్వామి, కనుముల రాజారెడ్డి, బోండ్ల నరేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో ప్రజావాణికి ఐదు వినతులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం సోమవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం ఐదు వినతులను అధికారులు స్వీకరించారు.వీటిలో హౌసింగ్ శాఖకు సంబంధించి రెండు, రోడ్లు భవనాల శాఖ (ఆర్ అండ్ బీ)కు ఒకటి, మిషన్ భగీరథ శాఖకు ఒకటి, పంచాయతీరాజ్ శాఖకు ఒక వినతి అందాయి. స్వీకరించిన వినతులను సంబంధిత శాఖల అధికారులకు పంపించినట్లు అధికారులు తెలిపారు.వినతుల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సీహెచ్ గణేష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మెట్‌పల్లిలో హోటళ్లపై మున్సిపల్ అధికారుల తనిఖీలు

ప్లాస్టిక్ పార్సిల్ కవర్లు స్వాధీనం.. రూ.10 వేల జరిమానా



మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని పలు హోటళ్లలో మున్సిపల్ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోటళ్లలో పార్సిళ్ల కోసం వినియోగిస్తున్న ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే పరిశుభ్రత పాటించని హోటల్ నిర్వాహకులకు రూ.10 వేల జరిమానా విధించారు.పట్టణంలోహోటల్ నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ సూచించారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్ నాయక్, జవాన్లు ముజీబ్, నిజాం, నరేష్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

సి ఎస్ ఆర్ నిధుల తో ఏర్పాటుచేసిన వైద్య పరికరాలను పరిశీలించిన కేటీఆర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ప్రత్యేక చొరవతో ఆజాద్ ఇంజనీరింగ్ లిమిటెడ్ సంస్థ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) చొరవలో భాగంగా, రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వైద్య పరికరాలను విరాళంగా అందించారు. సోమవారం జిల్లా ప్రధాన ఆస్పత్రిలో సి ఎస్ ఆర్ నిధులతో ఏర్పాటుచేసిన వైద్య పరికరాలను ఎమ్మెల్యే కేటీఆర్ పరిశీలించారు.1 మొబైల్ మోర్చ్యురీ ఫ్రీజర్ ప్లేట్ రీడర్ ,వాషర్ .ట్రూబీట్ 200, 12ఛానల్ ఈసీజీ, యంత్రం , స్పెక్ట్రా స్మార్ట్ ,పారామీటర్ మానిటర్, శ్వాస, ఉష్ణోగ్రత ,పూర్తి



ఆటోమేటిక్ హారిజాంటల్ సిలిండ్రికల్ స్టీమ్ స్టెరిలైజేషన్ ఛాంబర్ ,ఆర్టి వర్టికల్ స్టెరిలైజర్ ఆటోమేటిక్ ,వ్యాక్టెక్ సక్షన్ ఉపకరణం యంత్రాలను వైద్య ఆసుపత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, చక్రపాణి, బొల్లి రామ్మోహన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

గురుకుల కార్యదర్శికి ఉపాధ్యాయ సంఘం వినతి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయ, అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల సైదులు ఆధ్వర్యంలో ప్రతినిధులు సొసైటీ కార్యదర్శి గుగులోతు రవి నాయక్ ను కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. పీజీటీ, జేఎల్ ల ప్రొబేషన్ డిక్లరేషన్, 317 జీవో రద్దు లేదా 190 జీవో అమలు, పెండింగ్ డీఏ బకాయిల చెల్లింపు, గ్రేడ్1 ప్రిన్సిపల్స్ పోస్టులకు కౌన్సిలింగ్, నూతన స్టాఫింగ్ ప్యాటర్న్ విడుదల, రెండో శనివారం సెలవు, ప్రత్యేక ఉపాధ్యాయులకు ప్రమోషన్ ఛానెల్ ఏర్పాటుతో పాటు అన్ని క్యాడర్లలో వెంటనే పదోన్నతులు చేపట్టాలని కోరారు.సంగం డిమాండ్లపై కార్యదర్శి సానుకూలంగా స్పందిస్తూ.. త్వరలోనే సమస్యలను పరిష్కరించి, పదోన్నతుల ప్రక్రియను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సంతోష్, ఆవ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంటలో ఉచిత వైద్య శిబిరం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు.డాక్టర్ కవ్వంపల్లి అనురాధ (ఎం.డి.),అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్,హైదరాబాద్ ఆధ్వర్యంలో,మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ ఛైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.మంగళవారం ఉదయం 9 గంటలకు ఇల్లంతకుంటలోని చిన్నజీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ భవనంలో శిబిరం ప్రారంభం కానుంది.ఇందులో భాగంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతో పాటు షుగర్,బీపీ పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నారు.మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి,వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వైద్యుల సలహాలు అందించనున్నారు.మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి కోరారు.

అనారోగ్య సమస్యలతో వృద్ధురాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామానికి చెందిన దాడి దేవేంద్ర(75)అనారోగ్య సమస్యలతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం..దేవేంద్ర గత కొన్నేళ్లుగా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది.పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నప్పటికీ ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలిపారు.ఎవరు లేని సమయంలో ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది.గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను కాపాడేందుకు ప్రయత్నించేలోపే మృతి చెందినట్లు సమాచారం.మృతురాలి కుమారుడు రమణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పిర్యాదులు లేక మూగ బోయిన ప్రజావాణి

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమములో ఫిర్యాదుదారులు రాకపోవడంతో అధికారులు కుర్చీలకే పరిమితమయ్యారు. ప్రజలనుంచి అర్జీలు స్వీకరించి,వారి సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహించే ఈకార్యక్రమం ఫిర్యాదుదారులు లేక వెలవెలబోయింది.దీంతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణపై స్థానికంగా చర్చ జరుగుతోంది.ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు,రెవెన్యూ వివాదాలు,పెన్షన్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు, తాగునీరు,రహదారులు తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజావాణి కార్యక్రమం ఒక కీలక వేదికగా నిలుస్తోంది.ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారులకు నేరుగా వివరించి,పరిష్కారం పొందేందుకు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాల్సి ఉంటుంది.అయితే ఫిర్యాదుదారులు హాజరుకాకపోవడంతో అధికారులు కుర్చీలకే పరిమితం కావడం ఆశ్చర్యానికి గురిచేసింది.ప్రజావాణికి ఫిర్యాదుదారులు రాకపోవడానికి గల కారణాలపై మండలములో చర్చ సాగుతోంది.ప్రజలకు సమస్యలు తక్కువగా ఉన్నాయా అనే అంశం పై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ప్రజావాణితో సమస్యల పరిష్కారం

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



ప్రజావాణిలో వచ్చే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. మొత్తం 163 అర్జీలు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు.సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 04 దరఖాస్తు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 05 దరఖాస్తులు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంతోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాలు, అన్ని ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి రథోత్సవం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



:శ్రీ లక్ష్మీ సమేత వేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నాటి స్వామివారి రథోత్సవం కన్నులపండువగా, భక్తిశ్రద్ధల నడుమ సాగింది. వేలాది మంది భక్తులు హాజరై గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణాన్ని మారుమోగించారు. ఉదయం 5 గంటల నుంచే భక్తులు రథంపై కొలువుదీరిన శ్రీ లక్ష్మీ సమేత వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ వైభవ రథోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, బి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మారుతి, కొండూరి రవీందర్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిందం చక్రపాణి, బొల్లి రామ్మోహన్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఉద్యమకారులను అరెస్టు చేయడం సరికాదు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసి,జైలు జీవితం గడిపిన ఉద్యమకారులను ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదని మండల తెలంగాణ ఉద్యమకారుల అధ్యక్షుడు బట్టి చంద్రమౌళి అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఉద్యమకారుల త్యాగాలను ప్రభుత్వం గుర్తించాలని ఆయన కోరారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో తెలంగాణ ఉద్యమకారులు బొంబాయి రవి,బొల్లం కనకయ్య,జ్ఞానేశ్వర్,నరసింహారెడ్డి,ముబిన్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపూర్ లో సైడ్ డ్రైన్ పనులకు శ్రీకారం.

.తంగళ్లపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్లపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామంలో ఫస్ట్ వార్డులో సైడ్ డ్రైన్ నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు.పారిశుద్ధ్య మెరుగుదల, మురుగునీటి సమస్య నివారణలో భాగంగా ఈ పనులు చేపట్టినట్లు సర్పంచ్ గంధం శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొన్నాల నర్సింహులు,వార్డు సభ్యులు గడ్డం లహరి,చౌదరి పద్మ,గంధం లక్ష్మి,గంధం రమేష్,పత్యం శేఖర్, పొన్నాల అమృత,పంచాయతీ కార్యదర్శి ఈసరి లక్ష్మి,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దాకూరి మాధవరెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికి ఆదర్శం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

:ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి, బోయవాణిగా జీవితం గడిపి, సప్తర్షుల బోధనలతో మహర్షిగా మారి ఆదికావ్యం రామాయణం అనే అమరగ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. కృషి,నిబద్ధత ఉంటే మనుషులు ఋషులవుతారు, మహాపురుషులవుతారు దీనికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్.ఐ కు మధుకర్, రమేష్, సి.ఐ రవి సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మేజర్ గ్రామ పంచాయతీ సిబ్బంది రాజన ర్సు,సుధాకర్ లు పనుల నిమిత్తం నారాయణపూర్ గ్రామము వెళ్లి ముస్తాబాద్ కు తిరిగి వస్తున్న క్రమములో సోమవారం గూడెం ఇందిరమ్మ కాలనీలో బైక్ అదుపు తప్పి రాజనర్సు అనే జిపి సిబ్బందికి తీవ్ర గాయాలు కాగా సమాచారం తెలుసుకున్న ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి తన కారులో రాజనర్సు ను తీసుకెళ్ళి ప్రైవేట్ ఆసుపత్రిలో అడ్మిట్ చేసి వైద్యులచే చికిత్సను అందించారు.



రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

బాలల దినోత్సవం సందర్భంగా బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 14న హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులు ప్రదానం చేయనున్నట్లు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ తెలిపారు.14 ఏళ్ల వయసు గల విద్యార్థులు 34 రంగాల్లో తమ ప్రతిభను నిరూపించుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ప్రతిభకు సంబంధించిన మెరిట్ సర్టిఫికెట్లు,ప్రెస్ క్లిప్పింగ్స్,బయోడేటా,ఫొటోతో నవంబర్ 5వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా దరఖాస్తు పంపించాలని సూచించారు.

చిక్కుడువానిపల్లికి రూ.32 లక్షల నిధులు మంజూరు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని చిక్కుడువానిపల్లి గ్రామంలో అభివృద్ధి పనుల కోసం రూ.32 లక్షల నిధులు మంజూరి అయినట్లు సర్పంచ్ కళ్యాణ్ సోమవారం పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు,అంగన్‌వాడీ భవన నిర్మాణానికి రూ.12 లక్షలు కేటాయించారన్నారు.వీబీ జీ రామ్‌జీ గ్రాంట్ కింద జిల్లా కలెక్టర్ ఈ నిధులను మంజూరు చేశారని తెలిపారు.కు నిధులు మంజూరైనట్లు తెలిపారు.నిధుల మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్యే కు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

సర్ ప్రక్రియలో ప్రతి అంశాన్ని పక్కాగా నమోదు చేయాలి

ఎస్. ఐ.ఆర్. లో ప్రతి అంశాన్ని పారదర్శకంగా, పక్కాగా నమోదు చేయాలి
అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి
పెండింగ్‌లో ఉన్న నోటీసుల విచారణను త్వరితగతిన పూర్తి చేయాలి
భౌతిక, ఆన్‌లైన్ రికార్డులు, ఆధారాలను భద్రంగా నిర్వహించాలి
జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి..





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రతి అంశాన్ని పక్కాగా నమోదు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ పురోగతిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్.ఐ.ఆర్. ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని పారదర్శకంగా, పక్కాగా నమోదు చేయాలని సూచించారు. ఈ ప్రక్రియకు సంబంధించి సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) కింద దరఖాస్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అడిగిన వెంటనే వివరాలు అందించేందుకు అవసరమైన రికార్డులు, ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో పేర్లను చేర్చడానికి లేదా తొలగించడానికి సంబంధించి తగిన ధ్రువీకరణ పత్రాలు, ఆధారాలను తప్పనిసరిగా భద్రపరచాలని తెలిపారు. ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ దాదాపు ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో, మిగిలి ఉన్న సుమారు 4.50 లక్షల పెండింగ్ పనులను రాబోయే మూడు నుంచి నాలుగు రోజుల్లో, ఈ వారం చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఎస్.ఐ.ఆర్. నోటీసుల విచారణను త్వరితగతిన పూర్తి చేసి, నిర్దేశిత గడువులోగా ప్రక్రియను ముగించాలని ఆదేశించారు. అనర్హులుగా గుర్తించిన దరఖాస్తులకు సంబంధించి సరైన కారణాలు, తగిన డాక్యుమెంట్లు, ఆధారాలను పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 వేల దరఖాస్తులను అనర్హమైనవిగా గుర్తించగా, వాటిలో 44 వేల దరఖాస్తుల ప్రక్రియను తుది దశకు తీసుకువచ్చినట్లు తెలిపారు. అనర్హతకు సంబంధించిన ఆధారాలను రాజకీయ పార్టీలు, ఆర్‌టీఐ దరఖాస్తుదారులు లేదా ఇతరులు కోరినప్పుడు అందించేందుకు సిద్ధంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు. ఫారం6 దరఖాస్తుల పరిశీలనతో పాటు పెండింగ్ పనులను నవంబర్ 5వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఫారం7కు సంబంధించిన పెండింగ్ పనులను కూడా అదే గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ఈ దరఖాస్తులకు సంబంధించిన అవసరమైన పత్రాలు, ఆధారాలను సక్రమంగా భద్రపరచాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎల్.ఓ., ఏ.ఎల్.ఓ., ఈ.ఆర్.ఓ., బి.ఎల్.ఓ. స్థాయిల్లో అన్ని రికార్డులు, డాక్యుమెంట్లను భౌతికంగా, ఆన్‌లైన్‌లో భద్రంగా నిర్వహించాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఏవైనా న్యాయపరమైన వివాదాలు తలెత్తినా, సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు వచ్చినా వెంటనే అవసరమైన సమాచారం, ఆధారాలు అందించేలా రికార్డుల నిర్వహణ ఉండాలని స్పష్టం చేశారు. ఓటరు జాబితాలో అర్హులైన వారి పేర్ల సక్రమంగా నమోదయ్యేలా, అనర్హుల పేర్ల తొలగింపునకు సంబంధించి నిబంధనల ప్రకారం తగిన ఆధారాలు ఉండేలా అధికారులు బాధ్యతతో వ్యవ హరించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్య ప్రసాద్ జిల్లాలో ఎస్.ఐ.ఆర్. ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పెండింగ్ నోటీసుల విచారణను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి దరఖాస్తుకు సంబంధించిన వివరాలు, ఆధారాలను సేకరించి, సక్రమంగా నమోదు చేయాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన రికార్డులను భౌతికంగా, ఆన్‌లైన్‌లో భద్రపరచాలని, సమాచార హక్కు చట్టం కింద వివరాలు కోరినప్పుడు లేదా న్యాయపరమైన అవసరాలు ఏర్పడినప్పుడు వెంటనే అందించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్.ప్రసునంభా, ఈ.ఆర్. ఓ.లు, ఏ.ఈ.ఆర్.ఓ.లు, సంబంధిత ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ చీఫ్ ఖర్గే అనుచిత వ్యాఖ్యలను ఖండించిన భారత్ సురక్ష సమితి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త :

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలను భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు తీవ్రంగా ఖండించారు. జగిత్యాల కార్యాలయంలో. సోమవారం జరిగిన సమావేశంలో భారత్ సురక్ష సమితి నాయకులు ఏసిఎస్ రాజు, జిల్లా అధ్యక్షులు అక్కినపల్లి కాశీనాథం, సమరసత వేదిక కరీంనగర్ విభాగ్ సంయోజక్ చిట్ల గంగాధర్ లు మాట్లాడారు. ఆదివారం పాట్నాలో జరిగిన సమావేశంలో మోడీనే కాకుండా మోడీ తండ్రిని కూడా జైలుకు పంపిస్తామని ఖర్గే మాట్లాడటం ఆయన వయసుకు తగిన మాటలు కావని అన్నారు. లోక్ సభ, శాసనసభ ఎన్నికల్లో వరుస ఓటములతో అసహనంతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశ ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. భారతీయ సంస్కృతిలో పెద్దవాళ్లను, చనిపోయిన వాళ్లను గౌరవించడం మన సాంప్రదాయమని, 84 ఏళ్ల వయసులో పార్టీ అధ్యక్ష స్థానంలో ఉండి సహనం కోల్పోవడం సరికాదని విమర్శించారు. సర్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయని, అక్రమాలకు పాల్పడిన వారిని జైలుకు పంపిస్తా మనడం కాంగ్రెస్ అవివేకానికి నిదర్శనమన్నారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ 13 కోట్ల ఓట్ల తొలగింపు వివరాలు వెల్లడించినా, ఓటు కోల్పోయిన ఒక్క ఓటరును కూడా చూపించే ధైర్యం కాంగ్రెస్ కు లేదన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలతో అక్రమంగా దేశంలో స్థిరపడిన వారికి మద్దతుగా కాంగ్రెస్, ప్రతిపక్షాలు దేశంలో అల్లర్లు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కల్పించే కుట్రలు చేస్తున్నాయని వారు ఆరోపించారు. దేశ భక్తులైన ప్రజలు వీరి కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. ఈ సమావేశంలో కార్యదర్శి సింగం గంగాధర్, 22వ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి, వేముల పోచమల్లు, ఎడమల వెంకట్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ వీరన్న, కొత్తకొండ గాదాసు భూమన్న, బాసెట్టి ప్రభాకర్, నరేందుల శ్రీనివాస్, సిరిపురం గంగారం, వేముల దేవరాజం, బాసెట్టి దుబ్బరాజం, పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామీణ పరిపాలనకు గ్రామ పంచాయతీ భవనం కీలకమని, గ్రామ ప్రజలకు స్థానిక పాలన సేవలు మరింత చేరువ కావడానికి ఇటువంటి భవనాలు దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజల సమస్యలను పరిష్కరించాలి శానిటేషన్ త్రాగునీరు మోలిక సదుపాయాలు ప్రధానం అన్నారు ఏ సమస్య ఉన్న గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలి అని సర్పంచ్ మహేష్ వారి పాలక మండలికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త



నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ హనుమాజీపేట గ్రామంలో నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలను జరిపించగా, ఎమ్మెల్యే నవగ్రహ దేవతల ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. భక్తి భావం సమాజంలో ఐక్యతను పెంపొంది స్తుందని, హనుమాజీపేట గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నవగ్రహ దేవతలను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డు దామోదర్, మాజీ ఎఎంసి చైర్మన్ నక్కల రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, మాజీ సర్పంచ్ బొనగిరి నారాయణ, పాక్స్ డైరెక్టర్ మంచాల మల్లేశం, నాయకులు మనోహర్, నరేష్‌లతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఆలయ అర్చకులు గ్రామస్థులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

కలెక్టరేట్ జగిత్యాల (ప్రభుత్వ) పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని తహసీల్దార్ ఆఫీస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జగిత్యాల కలెక్టరేట్ ప్రభుత్వ పెట్రోల్ బంక్ ను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఐఏఎస్ సోమవారం ప్రారంభించారు. ఐ.డి ఓ.సి. ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి సహకారంతో ఈ పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేశారు. పట్టణంలోని తహసీల్దార్ ఆఫీస్ చౌరస్తాకు వచ్చే ప్రజలు, అధికారులు, ఉద్యోగులు, వాహనదారులకు ఇంధనాన్ని సులభంగా అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పెట్రోల్ బంక్‌లో నాణ్యత ప్రమాణాలు, సరైన కొలతలు, భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సేవలు అందించాలని, పెట్రోల్ బంక్ నిర్వహణలో పారదర్శకత పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన ఇంధనాన్ని అందించడంతో పాటు, వాహనదారులకు సౌకర్యవంతంగా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రెవెన్యూ అధికారి కె వై ప్రసాద్ (డీఆర్ఓ), ఆర్డీఓ మధుసూదన్, కలెక్టరేట్ ఏఓ కిషన్, జిల్లా పౌరసరఫరాల శాఖకు సంబంధించిన అధికారులు, పెట్రోల్ బంక్‌కు సంబంధించిన అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధే మా పాలకవర్గ లక్ష్యం

1,2, 32, 34 డివిజన్లలో పర్యటించిన మేయర్ కొలగాని శ్రీనివాస్

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మేయర్

కరీంనగర్,ప్రభాతవార్త :

నగర అభివృద్ధే ధ్యేయంగా మా పాలకవర్గం పని చేస్తుందని మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా సోమవారం 1,2,32,33 డివిజన్లలో మేయర్ కొలగాని శ్రీనివాస్ పర్యటించారు. 2 వ డివిజన్ తీగలగుట్టపల్లి లో నగరపాలక సంస్థకు చెందిన 11 లక్షల సాధారణ నిధులతో ఎస్ డబ్లుజీ పైపులైన్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణం పనులకు భూమీ పూజ చేశారు.అనంతరం 32 వ డివిజన్ హుస్సేన్ పురలో స్థానిక కార్పొరేటర్ షేక్ యూసూఫ్ తో కలిసి 20 లక్షల యూఐడీఎఫ్ నిధులతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. 34 వ డివిజన్ హుస్సేన్ పురలో స్థానిక కార్పొరేటర్ సమీనా పర్వీన్ తో కలిసి యూఐడీఎఫ్ కు చెందిన 10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు భూమీ పూజ చేశారు. అనంతరం 1 వ డివిజన్ ఆరెపల్లి లో స్థానిక కార్పొరేటర్ బారి అపర్ణ జితేంధర్ తో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన 27 లక్షల సాధారణ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లకు ఆదేశించారు.పనులు ప్రారంభోత్సవాలు చేసి.... పనులు స్టాట్ చేయని కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ...కరీంనగర్ నగరపాలక సంస్థ లో మా పాలకవర్గం ఏర్పడిన నుండి అన్ని డివిజన్లలో వివిధ గ్రాంట్ల నుండి వందల కోట్లు నిధులు కేటాయించి అభివృద్ధి పనుల పరంపరా కొనసాగిస్తున్నామని. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో సలహాల సూచనల మేరకు అన్ని డివిజన్లను సమగ్రంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని. యూఐడిఎఫ్ కింద 50 కోట్లతో డివిజన్ల వారిగా అభివృద్ధి పనులు ప్రారంభించి... ప్రజలకు కావల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఒక వైపు నగరం మరో వైపు విలీన శివారు ప్రాంతాల డివిజన్ల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి... ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టడం జరిగిందని నగర అభివృద్ధిని నిరంతర ప్రక్రియగా కొనసాగించేందుకు మా పాలకవర్గం ప్రత్యేక చర్యలు



చేపడుతుందన్నారు. మా పాలకవర్గం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నగరంలో అభివృద్ధి పనులు చేపట్టి... సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు మా పాలకవర్గం ఒక ప్రణాళికతో ముందుకు సాగుతుందని. అంతే కాకుండా నగరపాలక సంస్థ నిధులు, అర్థిక సంఘం నిధులతో కూడ పలు డివిజన్ల లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు ప్రారంభం చేశామని తెలిపారు. చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. నగర వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేసేలా అధికారులు, కాంట్రాక్టర్లు చర్యలు తీస్కోవాలని సూచించారు. పనులు జరుగుతున్న చోట డ్రైనేజీ లు, సీసీ రోడ్ల పనుల్లో అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి పనుల్లో సరైన లెవల్స్ పాటించి... ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు. ఇప్పటి వరకు పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. 32 వ డివిజన్ హుస్సేన్ పుర ప్రాంతంలో మరో 30 లక్షల నిధుల కు సంబంధించిన పనులను కూడ త్వరలోనే ప్రారంభం చేస్తామని. 34 వ డివిజన్ అభివృద్ధి కి కూడ యూఐడిఎఫ్ కింద ఇప్పటికే నిధులు కేటాయించి పనులు ప్రారంభం చేశామని తెలిపారు. 1, 2 డివిజన్లలో కూడ యూఐడిఎఫ్ లో నిధులు కేటాయించి పనులను ప్రారంభం చేశామని... మరిన్ని నిధులతో పెండింగ్ సమస్యలను కూడ దశల వారిగా పరిష్కరిస్తామని. పార్టీలకు అతీతంగా మా పాలకవర్గం డివిజన్ల అభివృద్ధి కోసం నిధులు కేటాయించి పనులు ప్రారంభిస్తా.... ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, అధికారులు, స్థానిక డివిజన్ల ప్రజలు పాల్గొన్నారు.

రేకుర్తిలో వైద్య ఆరోగ్య శాఖ భూమి కబ్జాపై ఫిర్యాదు

అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేయాలి: ఏ ఐ ఎఫ్ బి డిమాండ్

కొత్తపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 20వ డివిజన్, రేకుర్తిలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు కేటాయించిన అత్యంత విలువైన ప్రభుత్వ భూమి (సర్వే నెం: 132, 133) ఆక్రమణకు గురవుతోందని, దీనిపై తక్షణమే విచారణ జరిపి అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు.సోమవారం కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ కలిసి ఆక్రమణపై ఆధారాలతో సహా వినతిపత్రం అందజేశారు. విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బండారి శేఖర్, 27వ డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల, తంగేళ్ళ కిరణ్ కుమార్, కె. బద్రి మాట్లాడుతూ... తెలంగాణ పురపాలక చట్టం2019 మరియు తెలంగాణ ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొహిబిషన్) యాక్ట్1982 కింద తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రేకుర్తి సర్వే నెం. 132, 133 లోని ప్లాట్ నెం. 119/తి ను ముత్యాల సంజయ్ ప్రసన్న (తండ్రి: క్రిష్టదాస్) అనే వ్యక్తి



అక్రమంగా ఆక్రమించారని అన్నారు. పాత రేకుర్తి గ్రామ పంచాయతీ పేరిట వెనుకటి తేదీలతో /82/2018, తేదీ: 23062018) సృష్టించిన నకిలీ అనుమతి పత్రాలు చూపించి మున్సిపల్ కార్పొరేషన్ నుండి ఇంటి నంబర్ అక్రమంగా పొందారు. కార్పొరేషన్‌లో విలీనమైనప్పుడు అప్పగించిన అధికారిక పంచాయతీ రికార్డులలో ఈ అనుమతి నమోదు ఎక్కడా లేదు.ఎలాంటి ప్రామాణిక లింక్ డాక్యుమెంట్లు లేకుండా, రిజిస్ట్రేషన్ యాక్ట్ 1908 లోని సెక్షన్ 22తి ను ఉల్లంఘిస్తూ గంగాధర సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారనీ దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేయాలనీ డిమాండ్ చేశారు.

అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సీపీ గౌష్ ఆలం

గంగాధర పోలీస్ స్టేషన్‌లో అమరవీరుడు గుజ్జెటి మహేష్ విగ్రహానికి ఘన నివాళి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

అమరుడి కుటుంబానికి సన్మానం.. విద్యార్థులకు 'ఓపెన్ హౌస్' ప్రదర్శపోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా గంగాధర పోలీస్ స్టేషన్ ఆవరణలో కొలువుదీరిన అమరవీరుడు, కానిస్టేబుల్ గుజ్జెటి మహేష్ విగ్రహానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 2008లో మావోయిస్టులు, గ్రేహౌండ్స్ బలగాల మధ్య జరిగిన బలిమెల దుర్ఘటనలో విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన మహేష్ సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. అనంతరం అమరుడి కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థుల కోసం 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆయుధాలు, పోలీస్ సేవలు, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ:"పోలీస్ ఉద్యోగం అంటేనే అత్యున్నత క్రమశిక్షణ, త్యాగనిరతితో కూడుకున్నది. సమాజ రక్షణ కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టే పోలీసుల సేవలు చిరస్మరణీయం.



విద్యార్థులు చిన్ననాటి నుంచే ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ:"దేశ అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది. అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుంది. వారి త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.అని అన్నారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయకుమార్, చొప్పదండి ఇన్‌స్పెక్టర్ ప్రదీప్, ఎస్సైలు వంశీకృష్ణ, రాజ్ కుమార్, రాజులతో పాటు పోలీస్ సిబ్బంది, అమరుడి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు



జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ట్రినిటీ విద్యార్థి

కొత్తపల్లి, అక్టోబర్ 26(ప్రభాతవార్త)



కరీంనగర్ రేకుర్తి సాలెహేనగర్‌లోని ట్రినిటీ - ది స్కూల్ ఆఫ్ లెర్నింగ్ విద్యార్థి ఎస్. రోహిత్ రెడ్డి(8వ తరగతి) 70వ కీబినీ రాష్ట్రస్థాయి థాంగ్ టా (మార్షల్ ఆర్ట్స్) పోటీలలో పాల్గొని అద్భుత ప్రతిభను మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యాలను ప్రదర్శించి బంగారు పతకాన్ని సాధించాడు. ఈ ఘన విజయంతో పాటు, జాతీయస్థాయి పోటీలకు కూడా ఎంపికయ్యాడు. జాతీయస్థాయి పోటీలు 2026 అక్టోబర్ 30వ తేదీ నుండి నవంబర్ 4వ తేదీవరకు న్యూఢిల్లీలో నిత్యాగరాజ్ స్టేడియంలో నిర్వహించబడనున్నాయి .ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ దాసరి ప్రశాంత్ రెడ్డి రోహిత్ రెడ్డిని అభినందిస్తూ, అతని విజయంపై హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రీడల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో రాణించేందుకు ట్రినిటీ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ప్రోత్సాహం, సహకారం అందిస్తాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, క్రీడలకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. నిజమైన విద్య అనేది విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడాలని, చదువుతో పాటు క్రీడలు కూడా వ్యక్తిత్వ వికాసంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన స్పష్టం చేశారు.పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రత్నమాల బెహరా రోహిత్ రెడ్డిని అభినందిస్తూ, తన ప్రతిభతో పాఠశాలకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకువచ్చినందుకు ప్రశంసించారు. రాబోయే జాతీయస్థాయి పోటీలలో కూడా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ప్రధాని నరేంద్ర మోదీ పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బీజేపీ నిరస

కరీంనగర్, ప్రభాతవార్త



:ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ,సోమవారం బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని గీతా భవన్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం మాట్లాడుతూ..దేశ అత్యున్నత పదవిలో కొనసాగుతూ, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్ఠను మరింత పెంచేందుకు,దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న తీరును చూసి ఓర్వలేక, రాజకీయ అక్కసుతో వ్యక్తిగత విమర్శలకు దిగడం కాంగ్రెస్ పార్టీ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు.ప్రధానమంత్రినే కాకుండా, ఆయన తండ్రి ని కూడా కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాజకీయాల్లో విమర్శలు విధానపరంగా ఉండాలే తప్ప, వ్యక్తిగత దూషణలకు, కుటుంబ సభ్యులను అవమానించే వ్యాఖ్యలకు తావుండకూడదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటువంటి అనుచిత వ్యాఖ్యలను తక్షణమే విరమించుకోవాలని, లేనిపక్షంలో ప్రజాస్వామ్యబద్ధంగా మరింత ఉధృతంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ.వెంకట్ రెడ్డి ,గుజ్జ శ్రీనివాసరావు, కనుమల్ల గణపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్లు సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

ఏసిపి మాధవి

హుజురాబాద్‌లో భారీ సైకిల్ ర్యాలీ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త

:ప్రజా రక్షణ, సమాజ శాంతిభద్రతల కోసం ప్రాణాలర్పించిన పోలీసుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని పట్టణంలో పోలీసుల ఆధ్వర్యంలో భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ రంగాపూర్ గ్రామం మీదుగా తిరిగి స్టేషన్‌కు చేరుకుంది.ఈ సందర్భంగా ఏసిపి మాధవి మాట్లాడుతూ... సమాజ రక్షణే ధ్యేయంగా పనిచేసి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగనిరతి చిరస్మరణీయమని కొనియాడారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా



ఇచ్చారు. యువత చట్టాలను గౌరవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు.నిరంతరం ప్రజల భద్రత కోసం శ్రమించే పోలీసుల సేవలు వెలకట్టలేనివని, అమరుల కుటుంబాలకు ప్రభుత్వం, సమాజం అండగా నిలవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్, రూరల్ సిఐలు టి. కరుణాకర్, వీరబత్తిని శ్రీనివాస్, రామకృష్ణ గౌడ్, పులి వెంకట్ గౌడ్, ఎస్ఐలు కొత్తపల్లి రవి, కట్కూరు శేఖర్ రెడ్డి, ఆవుల తిరుపతి, స్వాతి, క్రాంతి, ఏఎస్ఐ కమల, కౌన్సిలర్లు సొల్లు సునీత, కోయల్‌కార్ భారతి, భాస్కర్, తాళ్లపల్లి రమేష్, సర్పంచ్ కట్కూరు మల్లారెడ్డితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల విధుల పట్ల విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన

..జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ పరిధిలో గల పోలీస్ స్టేషన్ లో ఏసిపి వాసంశెట్టి మాధవి ఆధ్వర్యంలో సోమవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు పోలీసుల బాధ్యతలు, హక్కులు గురించి వివరించడంతో పాటు ప్రజలు తమ సమస్యలను తెలియజేసేందుకు నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసే విధానాన్ని గురించి పోలీసులు వివరించారు. బాలికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్స్ యొక్క విధివిధానాలు విద్యార్థినీలు చెప్పుకోవలసిన విషయాలను గురించి వారు వివరించారు. అనంతరం ఏసిపి మాధవి మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో డ్రగ్స్ వాడకం ఎక్కువ అవ్వడం వల్ల యువత ఆ మార్గం వైపు ప్రయాణిస్తున్నారని అలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా మంచి మార్గాలను ఎన్నుకోవడంతోపాటు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆమె సూచించారు. సంఘటన జరిగినప్పుడు పోలీసులకు నేరుగా 100 ద్వారా గాని 112 ద్వారా గాని ఫోన్ చేసినట్లయితే సత్వరమే స్పందించి తగు చర్యలు తీసుకోవడం



జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం పలువురు విద్యార్థినీలు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన ఓపెన్ హౌస్ వల్ల పోలీసుల యొక్క విధులు వారి యొక్క బాధ్యతలతో పాటు తాము తెలుసుకోవలసిన పలు అంశాలను గురించి పోలీసులు వివరించారు. భవిష్యత్తులో తమకు ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థిని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రామకృష్ణ గౌడ్ తో పాటు ఎస్ఐ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

రైస్,పారా బాయిల్డ్ రైస్ మిల్లులు, కాటన్ మిల్లులపై సమగ్ర విచారణ జరిపించాలి

.తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరి రాము..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మండలంలోని పారా బాయిల్డ్ రైస్ మిల్లులు, ఇతర రైస్ మిల్లులు, కాటన్ మిల్లులపై సమగ్ర విచారణ జరిపించి, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కోకన్వీనర్ చెల్పూరి రాము తెలిపారు.ఈ సందర్భంగా చెల్పూరి రాము మాట్లాడుతూ, ఆదివారం జమ్మికుంటలో సీబీసీఐడీ అధికారులు ముగ్గురు వ్యాపారులను మాత్రమే అదుపులోకి తీసుకున్నట్లు తెలిసిందని పేర్కొన్నారు. అయితే, ఈ వ్యవహారంలో మరికొందరి పాత్ర ఉన్నదా అనే అంశంతో పాటు, మండలంలోని సంబంధిత రైస్ మిల్లులు, పారా బాయిల్డ్ రైస్ మిల్లులల్లో జరిగిన లావాదేవీలపై కూడా సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.అదేవిధంగా, గత సీజన్‌లో జమ్మికుంట మండలంలోని కొన్ని కాటన్ మిల్లుల నిర్వాహకులు రైతుల నుంచి పత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేసి,



అనంతరం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ)కి విక్రయించి లాభాలు పొందినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి, వాస్తవాలను వెలికితీసి, అక్రమాలకు పాల్పడినట్లు తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతుల కష్టాన్ని ఆసరాగా చేసుకుని అక్రమాలకు పాల్పడే వ్యాపారులపై అధికారులు నిరక్ష్యం వహించకుండా, రైతులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని చెల్పూరి రాము కోరారు.

రైతు వేదికలో.. కేత్ బచావో కార్యక్రమం

.ఇల్లందుకుంట, ప్రభాతవార్త :

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన కేతు బచావో అభియాన్ కార్యక్రమం మన కరీంనగర్ వ్యవసాయ శాఖ ఆత్మ, కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట వారు సంయుక్తంగా నిర్వహించినటువంటి ఈ కార్యక్రమంలో ఏ .డి. ఏ. జి.సునీత మేడం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన ఆరుతడి పంటలు అయినా శనగ, వేరుశనగ, పెసర, మినుము, కూరగాయ పంటలు సాగు చేయాలని సూచించారు. నేల సంరక్షణ గురించి తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. సేంద్రియ ఎరువుల వాడకం పెంచి రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని రైతులను కోరారు. నేల సంరక్షణ కొరకు పచ్చిరొట్ట ఎరువుల వినియోగాన్ని పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేష్ సైంటిస్ట్ మాట్లాడుతూ మన వ్యవసాయం మరియు నేల సంరక్షణ విధానాలు, భూసారాన్ని పెంపొందించుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, ఎల్‌నినో



ప్రభావం వలన వర్షపాతం తక్కువ నమోదు కావడం వల్ల దానికి సంబంధించి ఆరుతడి పంటల సాగు పద్ధతుల గురించి క్లుప్తంగా వివరించారు. ప్రకృతి వ్యవసాయం పద్ధతులు కషాయాల తయారీ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారి రాజు యాదవ్, ఇల్లందకుంట సర్పంచ్ దార సురేష్, ఇల్లందకుంట క్లస్టర్ గ్రామ పరిధి సర్పంచులు, ప్రకృతి వ్యవసాయ రైతు శ్రీకాంత్ లతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసిల్దార్ నియామకానికి హామీ.

వీణవంక, ప్రభాతవార్త:

వీణవంక మండల తహసిల్దార్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న డిప్యూటీ తహసిల్దార్,సర్వేయర్ ఉద్యోగులు లేకపోవడంతో ప్రజా సమస్యల కోసం ప్రజలు ఇబ్బందిపడుతున్నారని, వీణవంక మండలము నర్సింగపూ రు గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త పత్తి వేణుగోపాల్ రెడ్డి సోమవారం కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ వాక్డే వారం రోజుల్లో డిప్యూటీ తహసిల్దార్ ను పంపిస్తామని హామీ ఇచ్చినట్లు వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నాడు

హుజూరాబాద్ వార్త

గుండ్ల చెరువు కాలువ ఆక్రమణలపై ప్రజావాణిలో ఫిర్యాదు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణంలోని గుండ్ల చెరువుకు నీరందించే ఎస్సారెస్పీ 16 ఏ ఉపకాలువ ఆక్రమణలకు గురైందని గుండ్ల చెరువు రక్షణ సమితి నాయకులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అలైన్‌మెంట్ మార్చి కాలువపై శాశ్వత నిర్మాణాలు చేపట్టడంతో సాగునీరు చెరువుకు రాకుండా చిలుకవాగులోకి వెళుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువలో మురుగునీరు కలుస్తుండటంతో వందల ఎకరాల ఆయకట్టుతో పాటు, 250 మత్స్యకార కుటుంబాల ఉపాధికి ముప్పు వాటిల్లుతోందని, దుర్వాసనతో స్థానికులు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. రెవెన్యూ నక్షా ఆధారంగా సర్వే చేసి ఆక్రమణలు తొలగించాలని, మురుగునీటికి ప్రత్యేక డ్రైనేజీ నిర్మించి ఎస్సారెస్పీ నీటిని చెరువుకు మళ్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుండ్ల చెరువు రక్షణ సమితి నాయకులు సాయికృష్ణ, అభినయ్, పసుల స్వామి, క్యాస రమేష్, కొలిపాక చిన్న, దేవుని సమ్మయ్య, రాజు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బాలల భద్రతపై అవగాహనే రక్షణ కవచం

రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. వీణప్రణతి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



బాలలపై జరిగే లైంగిక వేధింపులను అరికట్టేందుకు విద్యార్థుల్లో చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలని రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. వీణప్రణతి సూచించారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ కాలనీలో ఉన్న మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ... పోక్సో చట్టం, మంచి స్పర్శ, చెడు స్పర్శల మధ్య ఉన్న తేడాలు, అసభ్య ప్రవర్తనను ఎలా గుర్తించాలనే కీలక అంశాలను వివరించారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, లైంగిక వేధింపులకు పాల్పడినా ఏమాత్రం భయపడకుండా వెంటనే ఆ విషయాన్ని తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. బాలలపై లైంగిక నేరాలకు పాల్పడటం తీవ్ర శిక్షార్హమని, ఇలాంటి ఘటనలు జరిగితే దాచిపెట్టకుండా పోలీసులకు, అధికారులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. అంతేకాకుండా సామాజిక మాధ్యమాల (సోషల్ మీడియా) వినియోగంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గీతా షాజు, డైరెక్టర్ షాజు థామస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపిడిఓ ను సన్మానించిన సర్పంచులు.

వీణవంక, ప్రభాతవార్త:



వీణవంక మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నూతనంగా ఇటీవల భాద్యతలు స్వీకరించిన ఎల్. వెంకటేశ్వర రెడ్డినీ సోమవారం వీణవంక మండలం లసమక్క పల్లి గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ ,బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ మండల కుమారస్వామి,రామకృష్ణ పూర్ గ్రామ సర్పంచ్ దూడపాక శ్రీవేణి రాజు లు శాలువాతో ఘనంగా సన్మానించారు.

పోలీసుల విధులపై విద్యార్థినులకు ప్రత్యక్ష అవగాహన

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త : పోలీసుల విధులు, చట్టాల అమలు, ప్రజలకు అందించే సేవలపై విద్యార్థినులకు స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు ఎస్సై గట్ల సుధాకర్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు నిర్వహించే రోజువారీ విధులు, ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్రను పాఠశాల విద్యార్థినులకువివరించారు. స్టేషన్‌లోని లాకప్, వివిధ రికార్డుల నిర్వహణ, రిసెప్షన్ విభాగం పనితీరును ప్రత్యక్షంగా చూపిస్తూ పోలీస్ వ్యవస్థ ఎలా పనిచేస్తుందో అవగాహన కల్పించారు. ప్రజలకు న్యాయం అందించడంలో, సమస్యల పరిష్కారంలో పోలీసులు నిర్వహించే బాధ్యత లను వివరించి, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పనితీరును ప్రత్యక్షంగా తెలుసుకోవడం ద్వారా పాఠశాల



విద్యార్థినులకు పోలీస్ శాఖపై అవగాహన పెరిగింది. ఆపద సమయంలో పోలీసుల సహాయం ఎలా పొందాలి, ఫిర్యాదు ఎలా చేయాలి అనే అంశాలపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై నీలిమ, మహిళా రిసెప్షనిస్ట్ రజిని, సీసీటిఎన్ఎస్ రైటర్ జ్యోతి, పోలీస్ కానిస్టేబుళ్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలి. ఏవో భాస్కర్



ఓదెల, ప్రభాతవార్త: యాసంగి సీజన్‌లో వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటలను రైతులు ఎంచుకోవాలని ఓదెల మండల వ్యవసాయ అధికారి బిర్రు భాస్కర్ సూచించారు.సూపర్ ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు నీటి వినియోగంలో పొదుపు పాటిస్తూ పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. భూగర్భ జలమట్టాలు తగ్గడం, బోర్లు, బావుల్లో నీటి లభ్యత తగ్గడం, ప్రాజెక్టుల నుంచి సాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు అధిక నీటి వినియోగం అవసరమయ్యే వరి సాగుకు బదులుగా నువ్వులు, పెసలు, కందులు, మినుములు, మొక్కజొన్న, వేరుశనగ, శనగతో పాటు వివిధ రకాల కూరగాయల వంటి స్వల్పకాలిక ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు.నీటి కొరత కారణంగా వరి పంట సాగు చేసి ఆర్థికంగా నష్టపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. పంట మార్పిడిలో భాగంగా పప్పుధాన్యాల పంటలను సాగు చేయడం వల్ల ఆదాయం పొందడంతో పాటు భూసారం పెరిగి నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. తద్వారా వచ్చే ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగుకు సారవంతమైన భూములు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ కోరారు.

ఓదెల మండల తహసీల్దార్‌గా మహమ్మద్ షఫీ బాధ్యతలు....



ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండల నూతన తహసీల్దార్‌గా మహమ్మద్ షఫీ అదనపు బాధ్యతలు సోమవారం (ఎఫ్ఏసీ) స్వీకరించారు. ఇప్పటివరకు ఓదెల మండల ఇన్‌చార్జి తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌కు బదిలీ కావడంతో, ప్రస్తుతం మండల నాయబ్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న మహమ్మద్ షఫీకి ఇన్చార్జి తహసీల్దార్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించగా, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయం కు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి సమస్య పరిష్కారం చేసుకోవాలని ఆయన అన్నారు అదేవిధంగా పలువురు సర్పంచులు పాత్రికేయ మిత్రులు మహ్మద్ షఫీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గిర్దావర్ చంద్ర మోహన్, సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ, ఎంపీఎస్ఓ మల్లేశం, జూనియర్ అసిస్టెంట్ సాయికృష్ణతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఓదెలలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండల కేంద్రంలో వాల్మీకి బోయ సేవా సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వాల్మీకి మహర్షిని స్మరించుకుంటూ భక్తిశ్రద్ధలతో జయంతి వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో బోయ సామాజిక వర్గానికి చెందిన సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు బోయ సదానందం మాట్లాడుతూ.. ఆరు దశాబ్దాల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో బోయ కులం ఎస్టీ జాబితాలో ఉండేదని, అనంతరం ఆ జాబితా నుంచి తొలగించి బీసీ వర్గంలో చేర్చడంతో బోయ సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. దీనివల్ల విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో అనేక అవకాశాలను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వాల్మీకి బోయలను బీసీఏ జాబితా నుంచి ఎస్టీ జాబితాలోకి పునరుద్ధరించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓదెల వాల్మీకి బోయ కుల సంఘం అధ్యక్షుడు బోయ సదానందం, ప్రధాన కార్యదర్శి మీనుగు సంతోష్, కోశాధికారి మీనుగు రమేష్, సంఘం సభ్యులు బోగె కనకయ్య, బోగె కుమార్, బోగె శ్రీనివాస్, బోగె బిక్షపతి, మండల రాజు, పెనుకుల రమేష్, బోగె నవీన్, కుడుదుల సతీష్‌తో పాటు పలువురు సామాజిక వర్గ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

రాజకీయ ప్రాతినిధ్యంలో మాదిగలకు అన్యాయం ఆసంపల్లి శ్రీనివాస్

గోదావరిఖని,ప్రభాత వార్త: రాజకీయ పార్టీల ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తున్న మాదిగలకు రాజకీయ ప్రాతినిధ్యం, పదవుల కల్పనలో తగిన అవకాశం లభించడం లేదని తెలంగాణ మాదిగ మహాశక్తి కోర్ కమిటీ సభ్యుడు ఆసంపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం గోదావరిఖనిలో జరిగిన రామగుండం నియోజకవర్గ మాదిగ న్యాయవాదుల సమావేశంలో ఆయన మాట్లాడారు.´మన ఓట్లు మనక్కే నినాదంతో సామాజిక ఐక్యత, రాజకీయ చైతన్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశానికి పెద్దెల్లి ప్రకాష్ అధ్యక్షత వహించారు. గొరె రమేష్, పంగ శంకర్, ఇరుకిల్ల నర్సయ్య, ఆసంపల్లి రవీందర్, లంకా దాసరి రజిత, శోభారాణి, నాథరి అంజయ్య, లింగస్వామి, కాదశి శేఖర్, ఇరుగురాల సంతోష్, వరలక్ష్మి, కాంపెల్లి లక్ష్మీనారాయణ, ఇరుగురాల జీవన్ కుమార్, మాట్ల బాను, పొయిల సాగర్, గడ్డం సునీల్ కుమార్, బొల్లి శ్రీకాంత్, హేమప్రియ దర్శనితో పాటు పలువురు న్యాయవాదులు, సామాజిక నాయకులు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త



అంకంపల్లిలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలి

మూడు కిలోమీటర్లు నడిచి రేషన్ బియ్యం తెచ్చుకుంటున్న ప్రజలు.. వృద్ధులు, మహిళలకు తప్పని ఇబ్బందులు



కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త : గ్రామంలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని అంకంపల్లి గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రేషన్ బియ్యం తీసుకోవాలంటే సుమారు మూడు కిలోమీటర్ల దూరం మడిపల్లి గ్రామానికి నడిచి వెళ్లాల్సి వస్తోందని తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు రేషన్ బియ్యం కోసం అంత దూరం వెళ్లడం భారంగా మారిందని చెబుతున్నారు.ప్రభుత్వం అంకంపల్లిని నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసిన నేపథ్యంలో గ్రామంలో రేషన్ దుకాణాన్ని కూడా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామపంచాయతీ ఏర్పాటు చేయడంతో గ్రామంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని ఆశిస్తున్న ప్రజలకు రేషన్ దుకాణం లేకపోవడం ఇబ్బందికరంగా మారింది.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు స్పందించాలని, అంకంపల్లిలోనే రేషన్ దుకాణం ఏర్పాటు చేసి పేదలకు అందుబాటులో బియ్యం పంపిణీ చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు తక్షణ చర్యలు తీసుకొని తమ కష్టాలను తొలగించాలని కోరుతున్నారు. రేషన్ దుకాణం లేకపోవడం వల్ల అంకంపల్లి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వృద్ధులు మహిళలు సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మడిపల్లి గ్రామానికి వెళ్లాల్సి వస్తుంది అని గ్రామ ప్రజలు అంటున్నారు తక్షణమే అధికారులు రాజకీయ నాయకులు కల్పించుకొని అంకంపల్లి ప్రజల కోరిక మేరకు రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజల తరఫున కోరుతున్నాను.

పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నాం

మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లజ్యేండా చౌరస్తా నుంచి పెద్ద మసీదు వరకు రోడ్డు విస్తరణ పనుల

పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా జెండా చౌరస్తా నుంచి పెద్ద మసీదు వరకు మెయిన్ రోడ్ విస్తరణ పనులను ప్రారంభించినట్లు మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్‌తో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జెండా చౌరస్తా వద్ద డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్నందున అక్కడి నుంచి పెద్ద మసీదు వరకు రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, అవసరమైన మేరకు రహదారిని మూసివేయాల్సి వస్తుందని వివరించారు. పట్టణ ప్రజలు ఈ విషయాన్ని గమనించి పనులు సజావుగా సాగేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మంథని నర్సింగ్, టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్, ఏఈ రాజ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ సురేందర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



ఎల్లంపల్లి ప్రాజెక్టు కుడి కాలువ నిర్మాణాన్ని రద్దు చేయాలి

ప్రజావాణిలో కలెక్టర్ ను కోరిన రైతులు



మల్యాల, ప్రభాతవార్త : ఇప్పటికే తమ విలువైన భూములు రైల్వే, వరద కాలువ, జాతీయ రహదారికి కోల్పోయమని, మళ్లీ కాలువ పేరుతో మా భూములు లాక్కోవద్దనీ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మల్యాల మండలానికి చెందిన పలువురు రైతులు కలెక్టర్ కు మొరపెట్టుకున్నారు, ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా నిర్మించ తలపెట్టిన కుడి కాలువ నిర్మాణాన్ని రద్దు చేయాలని మండలంలో ముత్యంపేట, మల్యాల, గుడిపేట, సర్వపూర్ గ్రామాలకు చెందిన రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి, తమ వ్యవసాయ భూములను కాపాడాలని విజ్ఞప్తి చేశారు,ఎన్నో విలువైన భూములను ఇప్పటికే కోల్పోయి ఉండగా, ఎల్లంపల్లి ప్రాజెక్టు కుడి కాలువ నిర్మాణం చేపడితే మరిన్ని పంట భూములు కోల్పోయి, వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న తమ కుటుంబాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే మల్యాల చెరువులను నింపేందుకు ప్రత్యామ్నాయ మార్గంగా నూకపెల్లి రెగ్యులేటర్ నుంచి వరద కాలువ ద్వారా రాయని చెరువును నింపే ప్రతిపాదనలు అమలు చేయాలని ఇందుకోసం అధికారులు పరిశీలించాలని రైతులు కోరారు. ఈ మార్గం సాంకేతికంగా సాధ్యమైతే అదనపు భూసేకరణ అవసరం లేకుండా చెరువును నింపే అవకాశం సులభంగా ఉంటుందని దీంతో రైతులకు మేలు తోపాటు ప్రభుత్వానికి ఖర్చు భారీగా తగ్గుతుందని, అంతేకాకుండా రైతుల జీవనోపాధిని, సాగు భూములను పరిరక్షించేలా ప్రభుత్వం స్పందించాలని, రాయని చెరువుకు ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నీరు అందించే అవకాశాన్ని పరిశీలించి, ప్రతిపాదిత కుడి కాలువ నిర్మాణాన్ని రద్దు చేయాలని ముత్యంపేట, మల్యాల, గుడిపేట, సర్వపూర్ గ్రామాల రైతులు ఈ సందర్భంగా కలెక్టర్కు అందజేసిన వినతిపత్రంలో కోరారు,



నీటి పొదుపుపై
వార్డుల్లో సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రచారం

మల్యాల, ప్రభాతవార్త: ఎల్ నినో ప్రభావంతో రానున్న కరువు పరిస్థితులను ఎదుర్కునేందుకు గాను ప్రతి ఒక్కరు ఇంటిలో నీటిని పొదుపుగా వాడాలని మల్యాల మేజర్ పంచాయతీ సర్పంచ్ బొట్ల జయ ప్రసాద్ అన్నారు, సోమవారం16 వార్డులో ఇంటింటికి వెళ్లి నీటిని వృధా చేయకుండా బాధ్యతగా పొదుపుగా వాడాలని పిలుపునిచ్చారు, అంతేకా కుండా గ్రామపంచాయతీ సరఫరా చేస్తున్న నీటి కుళాయిల వద్ద నీరు వృధా కాకుండా గేట్ వాల్వ్ లను ఏర్పాటు చేయించారు, రాబోయే కరువు పరిస్థితులను గ్రామస్తులమంతా సమిష్టిగా తరిమికొట్టేందుకు పంచాయతీకి సహకరించాలని అన్నారు, పంచాయతీ ఈవో శ్రీకాంత్ తోపాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు,

రెండవసారి బిజెపి
జిల్లా కార్యదర్శి గా చేపూరి సత్యనారాయ

చొప్పదండి,ప్రభాతవర్త: నాపై నమ్మకం ఉంచి, నా కృషిని గుర్తించి మరోసారి భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా సేవ చేసే అవకాశం కల్పించిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి, బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశంకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేసారు ఈ బాధ్యత నాకు దక్కిన గౌరవంగా మాత్రమే కాకుండా, పార్టీ అభివృద్ధికి మరింత కష్టపడి పనిచేయాల్సి న గురుతర బాధ్యతగా భావిస్తు న్నాను. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీ సిద్ధాం తాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, ప్రజాసేవే లక్ష్యంగా అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇస్తున్నాను. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రజాసేవే పరమావధిగా నాయకుల నమ్మ కాన్ని నిలబెట్టుకోవడమే నా కర్తవ్యం అన్నారు.





రైతుల సంక్షేమం.. భూసార పరిరక్షణ
సుస్థిర వ్యవసాయమే లక్ష్యం
రైతులకు శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహన

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ఖేత్ బచావో అభియాన్ 2026 లక్ష్యాలను వివరిస్తూ రైతులకు భూసార పరిరక్షణ, ఎరువుల సమతుల్య వినియోగం, పంట అవశేషాల నిర్వహణ, ప్రకృతి వ్యవసాయం, నీటి పొదుపు, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ముందుకు సాగాలని అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. చొప్పదండి వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు ప్రియదర్శిని మాట్లాడుతూ, భూసార పరిరక్షణ సుస్థిర వ్యవసాయానికి పునాది అని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ మాట్లాడుతూ, నేలలోని పోషకాల స్థితిని తెలుసుకోవడానికి భూసార పరీక్షలు ఎంతో ముఖ్యమని తెలిపారు. పంట అవసరాలు, నేల స్వభావం, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకొని ఎరువులను వినియోగించాలని సూచించారు.

జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రానికి చెందిన కీటక శాస్త్రవేత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, సేంద్రియ పదార్థాల వినియోగం, పంటల మార్పిడి, నీటి సమర్థ వినియోగం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, సాగు ఖర్చులను తగ్గించుకునే పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రైతులు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను పాటించాలి ఖేత్ బచావో అభియాన్ ప్రధాన ఉద్దేశం భూమి ఆరోగ్యాన్ని పరిరక్షించడం, వ్యవసాయ వనరులను సమర్థవంతంగా వినియోగించడం, రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడం అని అధికారులు పేర్కొన్నారు. రైతులు భూసార పరీక్షలు, సమతుల్య ఎరువుల వినియోగం, పంటల వైవిధ్యీకరణ, పంట అవశేషాల నిర్వహణ, సమగ్ర సస్యరక్షణ వంటి పద్ధతులను పాటిస్తూ సుస్థిర వ్యవసాయం వైపు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు ప్రియదర్శిని, మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్, జమ్మికుంట కేవీకే కీటక శాస్త్రవేత్త శ్రీనివాస్, ఆత్మ బీటీఎం స్రవంతి, వ్యవసాయ విస్తరణ అధికారి కవిత, హెచ్ఈపీ, రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ ప్రేమలత, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు. రైతులు కార్యక్రమంలో వివరించిన శాస్త్రీయ సూచనలను తమ పొలాల్లో అనుసరించి, నేల ఆరోగ్య పరిరక్షణకు, సాగు ఖర్చుల తగ్గింపునకు, సుస్థిర వ్యవసాయ అభివృద్ధికి సహకరించాలని అధికారులు కోరారు.

చొప్పదండి వార్త



నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో ప్రజల సౌకర్యార్థం కుందేళ్ల మారుతి ఇంటి నుండి చిల్ల నరేశ్ ఇంటి వరకు నూతన డ్రైనేజీ నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ చిల్ల అర్చన శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వడ్నూరి సరిత శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సి పల్ చైర్మన్ వడ్నూరి సరిత శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, మురుగునీటి సమస్యలను పరిష్కరిం చడం, వార్డుల్లో పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పడం లక్ష్యంగా మున్సిపల్ పాలకవర్గం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, వార్డు లవృద్ధికి ప్రాధాన్యతనిస్తూ దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య, 2వ వార్డు కౌన్సిలర్ కొట్టే సునీత అశోక్, 7వ వార్డు కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ రాజన్నల రాజు, 11వ వార్డు కౌన్సిలర్ పిట్టల వెంకటేష్, 12వ వార్డు కౌన్సిలర్ ముద్దం రాజేశ్వరి తిరుపతి, 13వ వార్డు కౌన్సిలర్ జిట్టా మంగ కుమార్ వార్డు ప్రజలు పాల్గొన్నారు. ఈ డ్రైనేజీ నిర్మాణ పనులతో స్థానిక ప్రజలకు మురుగునీటి సమస్యల నుంచి ఉపశమనం లభించడంతో పాటు వార్డులో పారిశుద్ధం మెరుగుపడుతుందని కౌన్సిలర్ చిల్ల అర్చన శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు.



ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

చొప్పదండి,ప్రభాతవార్త: వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని సోమవారం చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్డూరి సరితా శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య లు మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ ఆదికావ్యం రామాయ ణంను సంస్కృతంలో రచించినందున వాల్మీకి రామాయణంగా ప్రసిద్ధిగాం చినదని అన్నారు. అందుకే మహర్షి ని సంస్కృత భాషకు ఆదికవిగా, భార్గవుడు, కవికోకిల, వ్యాఖ్య విషారధుడు, మహా జ్ఞాని, భగవాన్ వాల్మీకి మహర్షి అని కూడా పిలుస్తారని సరిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజన్నల రాజు, పిట్టల వెంకటేష్, చిల్ల అర్చన శ్రవణ్ కుమార్, కొత్త సుమలత గంగారెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతి, జిట్ట మంగ కుమార్, మేనేజర్ మాలతి, టౌన్ ప్లానింగ్ అధికారి తేజస్విని, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, మెప్మా టిఎంసి అనిత, చాంద్ పాషా, జూనియర్ సహాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సూచిక బోర్డులను ఏర్పాటు చేయండి...

మల్యాల ,ప్రభాతవార్త:

మల్యాల గ్రామపంచాయతీ అంగడి బజార్ వద్ద వివిధ గ్రామాలకు వెళ్లే దారుల సూచిక బోర్డులు లేక ఇరుగుపొరుగు వాహనదారులు వెళ్లే దారి తెలియక అనేక అవస్థలు పడుతున్నారని మల్యాల తాజా మాజీ ఎంపీటీసీ రాచర్ల రమేష్ తెలిపారు, మల్యాల నుండి చొప్పదండి ఆరునకొండ వైపు, మల్యాల నుండి పెగడపల్లి, గొల్లపల్లి తదితర మండలాలకు వెళ్లే వాహనదారులు వెళ్లేదారి సూచికలు లేక మల్యాల అంగడి బజార్ వద్ద అయోమయానికి గురవుతున్నారని ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు గ్రామాలకు వెళ్లే దారుల సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు,

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మర్రిపల్లి కస్తూరిబా పాఠశాలలో వ్యాసరచన పోటీలు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థుల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంతో పాటు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను తెలియజేసి, యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచే లక్ష్యంతో వేములవాడ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో మర్రిపల్లి కస్తూరిబా పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ విషయాన్ని వేములవాడ రూరల్ ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు.రెండు అంశాలపై పోటీలుఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన ఈ పోటీల్లో భాగంగా రెండు అంశాలను ఎంపిక చేశారు. 'సైబర్ నేరాల నివారణలో పోలీసుల-పౌరుల పాత్ర', 'డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర - విద్యార్థులు డ్రగ్స్‌కు ఎలా దూరంగా ఉండగలరు' అనే అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలను వ్యాసాల రూపంలో వ్యక్తపరిచేలా పోటీలు నిర్వహించారు.బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలివిద్యార్థుల్లో సామాజిక బాధ్యత, చట్టాల పట్ల గౌరవం, సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలనపై చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాలు, లింకుల విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, చెడు అలవాట్లకు లోనుకాకుండా తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని తెలిపారు.విద్యార్థులు సైబర్ నేరాల నివారణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, సమాజంలో ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని, చట్టాలను గౌరవిస్తూ మంచి పౌరులుగా ఎదగాలని ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి సూచించారు.

స్తంభంపల్లి హైస్కూల్ ఆవరణలో మినీ కిచెన్ గార్డెన్ ప్రారంభం

బోయిన్ పల్లి ప్రభాత వార్త



హిందీ పండిట్ సతీష్ సార్ చొరవతో సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభంస్తంభంపల్లి గ్రామంలోని హైస్కూల్ ఆవరణలో హిందీ పండిట్ శ్రీ రాముల సతీష్ కుమార్ సార్ సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన మినీ కూరగాయల తోట (కిచెన్ గార్డెన్) ను గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ మాట్లాడుతూ..మన హైస్కూల్ ఆవరణలో మినీ కూరగాయల తోట ఏర్పాటు చేయడం ఎంతో మంచి ఆలోచన అని అన్నారు. ఈ తోట ద్వారా విద్యార్థులకు కూరగాయల సాగు, మొక్కల పెంపకం, ప్రకృతి పరిరక్షణపై అవగాహన కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు పుస్తకాల ద్వారా నేర్చుకోవడంతో పాటు, ఆచరణాత్మకంగా మొక్కలను పెంచడం, వాటి సంరక్షణ గురించి తెలుసుకోవడం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.చిన్న వయస్సు నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి పట్ల ప్రేమ, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన పెంపొందించడం అభినందనీయమని అన్నారు.ఈ కిచన్ గార్డెన్ తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన హిందీ పండిట్ శ్రీ రాముల సతీష్ సార్‌ను సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి వినూత్న కార్యక్రమాలు విద్యార్థులకు స్ఫూర్తినివ్వడంతో పాటు పాఠశాల అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉమా రాణి , ప్రైమరీ , ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు వార్డు సభ్యులు అక్కనపల్లి మధుకర్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణపు పనులు నత్తనడక

రుద్రంగి మండల బీఎస్పీ పార్టీ నాయకులు.

.రుద్రంగి ప్రభాత వార్త :



ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణపు పనులు నత్తడకన సాగుతున్నాయని, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేసారు. రుద్రంగి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు సందర్శించి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. రెండేళ్ల క్రితం ప్రారంభించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు ఇప్పటికీ పూర్తికాలేదని, పనులు నత్తనడకన సాగుతున్నాయని అన్నారు. ఆరు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇప్పటికీ ఎలక్ట్రిషియన్, ప్లంబింగ్, టైల్స్ తదితర పనులు పూర్తికాలేదని తెలిపారు. వైద్యం కోసం వేములవాడ ఏరియా ఆసుపత్రికి వెళ్లాల్సి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకుడు కాదాసు మహేందర్ మాట్లాడుతూ.. విద్య, వైద్యం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం 90 శాతం పూర్తయిందని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతూ ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. వాస్తవంగా ఇంకా అనేక పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా నిర్మాణ పనులను వేగవంతం చేసి, ఆసుపత్రిని త్వరగా పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల కోశాధికారి కట్కూరి వినోద్ నాయకులు కట్కూరి అనిల్, కాదాసు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ కు వినతి పత్రం అందజేత

బోయిన్ పల్లి ప్రభాత వార్త



తెలంగాణ రాష్ట్రంలో వార్డు సభ్యుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర సెక్రెటేరియట్ సచివాలయంలో రాష్ట్రమంత్రి అహ్మద్ అజారుద్దీన్ ను కలసి వార్డు సభ్యుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ముఖ్యంగా వార్డు సభ్యులకు 5 వేల గౌరవ వేతనం ఇవ్వాలని, హెల్త్ ఇన్సూరెన్స్ 10 లక్షలు ఇవ్వాలని,అకాల మరణం చెందితే 15 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, శిలా పలకాల పై వార్డు సభ్యుల పేర్లను ముద్రించాలని,వార్డు సభ్యుల సంక్షేమ బోర్డును అమలు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య,జిల్లా అధ్యక్షులు గంగాధర వెంకటరమణ, జమున తది తరులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త



ప్రభుత్వ ఆస్తులను కాపాడాలి

దేశాయి పల్లి వాసుల వినతి పత్రం అందజేత

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని దేశాయి పల్లి గ్రామ పాలక వర్గం ప్రజల ఆధ్వర్యం లో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణి లో ప్రభుత్వం భూములను ఆక్రమించి చదును చేసుకుంటున్న వారి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. తక్షణమే గ్రామంలోని ప్రభుత్వ భూములను సర్వే నిర్వహించి స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిమ్మ భాగ్యలక్ష్మి మ్మ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు,ప్రజలు ,రైతులు పాల్గొన్నారు.

భీమేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ



వేములవాడ ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తలనీలాలు, కోడె మొక్కులతో పాటు అభిషేకాలు, అన్నపూజ, నిత్యకళ్యాణం, చండీహోమం, కుంకుమ పూజ, లింగార్చన నిర్వహించారు.భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. డిఈఓ ప్రతాప నవీన్ కోడె చెక్‌పోస్ట్, దర్శన క్యూ లైన్లు, కోడెలు కట్టే ప్రదేశాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్ శర్మ, ఆలయ ఉద్యోగులు, ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇంటి స్థలాలను కేటాయించాలి

జిల్లా కలెక్టర్. ఆర్డీవోకు వినతి

చందుర్తి : ప్రభాతవార్త



జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిస్కారం కోసం సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరీమా అగ్రవాల్.ఆర్డీఓ. కే. ఎస్. బి కుమారి కి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జర్నలిస్ట్ ల కు చందుర్తి మండలం మూడపల్లి శివారులో 14/1/13 సర్వే నంబర్ లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం 27 గుంటల స్థలం కేటాయించగా అట్టి స్థలం లో పట్టాలు ఇప్పించాలని కొరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గడ్డం తిరుపతి రెడ్డి, రాచర్ల రాజు, బుర్ర శ్రీనివాస్ గౌడ్. జోగినిపల్లి చందు, గాలిపెల్లి సుధీర్, గోలి నరేష్, ప్రసాద్ తదితరులుఉన్నారు.

ఎన్గల్ గ్రామంలో భూ సర్వే



చందుర్తి: ప్రభాతవార్త

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో భూ సర్వే కార్యక్రమాన్ని చందుర్తి తహసిల్దార్ భూపతి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తాహా సిల్దార్ మాట్లాడుతూ భూ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ చామంతి. రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి బోధనలు సమాజానికి మార్గదర్శకం

ఓడేడు గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి ఓడేడులో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

ముత్తారం, ప్రభాతవార్త:

మహర్షి వాల్మీకి బోధించిన నైతిక విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో పాటించాలని, ఆయన ఆశయాల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఓడేడు గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి అన్నారు. ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో వాల్మీకి జయంతిని పురస్కరించుకుని వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ రామాయణం వంటి గొప్ప మహాకావ్యాన్ని ప్రపంచానికి అందించిన మహర్షి వాల్మీకి సమాజానికి అందించిన సందేశం



చిరస్మరణీయమని తెలిపారు. ఆయన చూపిన సన్మార్గాన్ని అనుసరించి సమాజ శ్రేయస్సుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వాల్మీకి సంఘం పెద్దలు, నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి సంస్థ అన్ని ఏరియాల వ్యాప్తంగా ఈనెల 26 నుండి నవంబర్ 1 వరకు నిర్వహించనున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా సోమవారం జి.ఎం కార్యాలయంలో రామగుండం3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ యం.రామ్మోహన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేసి వారోత్సవాలను ప్రారంభించి, సత్యనిష్ఠ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం ఉద్యోగులకు అవగాహన కల్పించడం కోసం విడుదల చేసిన గోడ పత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "నిజాయితీ తో సమృద్ధి" అనే అంశంపై ఈ అవగాహన వారోత్సవాలను జరుపుకుంటున్నామని, అవినీతి వ్యతిరేక ప్రచారానికి సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ మద్దతు తెలుపుతుందని, ప్రతి ఉద్యోగి అప్రమత్తతతో విధులు నిర్వహిస్తూ సంస్థకు నష్టం వాటిల్లే ఘటనలు అరికట్టడంలో తమవంతు కృషి చేయాలని, రానున్న రోజుల్లో సింగరేణి సంస్థను అత్యున్నత శిఖరాలకు తీసుకెళ్లేలా కృషి చేయాలని కోరారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ప్రతి ఉద్యోగికి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.దీనిలో భాగంగా ఉద్యోగులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణిలో అవినీతిని



పారద్రోలడంతో పాటు ఉద్యోగులు బాధ్యతగా వ్యవహరించడం, అక్రమాలకు తావు లేకుండా చూసేందుకు విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా, ఎలాంటి స్వార్థం లేకుండా పని చేసినప్పుడే అవినీతిని అరికట్టగలమని అన్నారు.ఆర్ జి త్రీ, ఏపీఏ ఏరియాలోని అన్ని గనులు, విభాగాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి సత్యనిష్ఠ ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు జి.రాజేందర్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.లక్ష్మీనారాయణ, ఐ ఈ డిజియం బి.టి.మురళీ కృష్ణ, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి ఎన్.వంశీధర్, పర్యావరణ అధికారి ప్రశాంత్ జీవన్, సీనియర్ పిఓ పి.రాజేశం, ఇతర అధికారులు, జి.ఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సేంద్రీయ వ్యవసాయంతో అధిక దిగుబడులు

గో ఆధారిత ఉత్పత్తులను ప్రజలు వినియోగించుకోవాలి

తాసిల్దార్ పర్నాంది సుమన్ ఏవో చిందం శ్రీకాంత్

రామగిరి ప్రభాతవార్త

సేంద్రియ వ్యవసాయంతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని అలాగే గో ఆధారిత ఉత్పత్తులు ప్రజలు వినియోగించుకోవాలని రామగిరి తాసిల్దార్ పర్నాంది సుమన్ వ్యవసాయ అధికారి బండి శ్రీకాంత్ అన్నారు. సోమవారంరామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో సేంద్రీయ పద్ధతిలో వరి సాగు చేస్తున్న రైతు యాదగిరి శ్రీనివాస్ వరి పొలాన్ని తాసిల్దార్ సుమన్ తో కలిసి మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ సందర్శించారు. సుమారు మూడు ఎకరాలలో సుమారు 400 ల వరి వంగడాలకు సంబంధించి, సేంద్రియ వ్యవసాయం ద్వారా వరి సాగు చేస్తున్నట్లు రైతు తెలిపారు. రైతు సేంద్రియ వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న రకాలలో నవారా, కాలాబట్టి ,కూచిపటాలియ, జైశ్రీరామ్, చిట్టి ముత్యాలు, బర్మా



బ్లాక్, పరిమళ సాంబ వంటి వంగడాలు ఉన్నాయి. అదేవిధంగా వారు గో ఆధారిత ఉత్పత్తులతో తయారు చేస్తున్న దూద్ స్టిక్స్ ,దోమతెరలు, దీపపు ప్రమిదలు యూనిట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండిన ఉత్పత్తులను తీసుకోవడం ద్వారా నేలను సంరక్షి చడమే కాకుండా మంచి ఆరోగ్యాన్ని కాపాడుకున్న వాళ్ళమవుతామని తెలిపారు. ఈ సందర్శనలో యాదగిరి శ్రీనివాసు, పద్మావతి పాల్గొన్నారు.

మంథని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను సత్కరించిన ఇనుము

మంథని రూరల్ ప్రభాతవార్త:

ఇటీవల జరిగిన బతుకమ్మ సంబరాలు దసరా వేడుకలను విజయవంతంగా నిర్వహించినామంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి లను మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ అభినందించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన వారిని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికై 8నెలలు గడుస్తున్న సందర్భంగా అదే విదంగా ఇటీవల బతుకమ్మ పండుగ దసరా పండుగల వేడుకలను విజయవంతంగా నిర్వహించి పలువురి మన్ననలు పొందిన మంథని మున్సిపల్ పాలకవర్గానికి అయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంథని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , 13 వ వార్డు కౌన్సిలర్ యెల్లంకి వంశీ , ,10 వ వార్డు కౌన్సిలర్



పెంటరి రాజు లను అయన సన్మానించారు. రాబోయే రోజుల్లో మంథని మున్సిపాలిటీ పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకొని వెళ్లి, పరిశుభ్రత, పచ్చదనం, పట్టణ సుందరీకరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయం డైరెక్టర్, వేల్పుల సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన

మంథని రూరల్ ప్రభాతవార్త:

సురక్షిత్ బచ్చన్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం బాలికల హైస్కూల్లో విద్యార్థులకు పోక్స్ చట్టం పైన అవగాహన కల్పించారు.జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఏం గీట్ల భరత్ రెడ్డి అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో మంథని సీనియర్ సివిల్ జడ్జ్ మల్లాడి అపర్ణ విద్యార్థులకు పోక్సో చట్టం పై, హక్కుల పై



విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బార్ వైస్ ప్రెసిడెంట్ కె రఘోత్తం రెడ్డి, శశి భూషణ్ కాచే, గౌతమి శ్రీలక్ష్మి, వ్యాస్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు



ఖమ్మంపల్లి అంబేద్కర్ యూత్ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా మంథని రఘు, ప్రధాన కార్యదర్శిగా మర్రి భానేష్

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ అంబేద్కర్ యూత్ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా మంథని రఘు, ఉపాధ్యక్షుడిగా మంథని రమేష్ (పులేందర్), ప్రధాన కార్యదర్శిగా మర్రి భానేష్, కార్యదర్శిగా తాండ్ర సన్నీ, కోశాధికారిగా తాండ్ర శ్రీకాంత్, గౌరవ అధ్యక్షుడిగా మంథని సతీష్ (నాని)లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా మంథని కుమార్, దాసారపు ప్రశాంత్, కందికొండ సంతోష్, ఓనాపాకల సాయికృష్ణ, తాండ్ర సునీల్ (బన్ని), కమిటీ సోషల్ మీడియా కన్వీనర్‌గా దాసారపు శశికాంత్‌ను నియమించారు. సలహాదారులుగా ఏట సంపత్, తాండ్ర మధుకర్, బూడిద శేఖర్, మంథని కుమార్ (చిన్న), మంథని సంతోష్ (సిద్ధూ) వ్యవహరించనున్నారు. యువత ఐక్యతతో ముందుకు సాగుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలనే లక్ష్యంతో కమిటీ పని చేస్తుందని నూతన అధ్యక్షుడు మంథని రఘు తెలిపారు.

గ్రామాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతాం



కేశనపల్లి సర్పంచ్ పెగడ తిరుమల కుమార్

ముత్తారం, ప్రభాతవార్త:

గ్రామాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని కేశనపల్లి సర్పంచ్ పెగడ తిరుమల కుమార్ అన్నారు. ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో సర్పంచ్ పెగడ తిరుమల కుమార్ అధ్యక్షతన సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటికే చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు రానున్న రోజుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమావేశంలో సమీక్షించి, పలు అంశాలపై చర్చించారు. గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం కీలకమని, అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని సమావేశంలో పేర్కొన్నారు. ఈ గ్రామసభలో ఉప సర్పంచ్ సింగనవేన సదయ్య, వార్డు సభ్యులు బుర్ర రవీందర్, గూట్లో ఓంకార్, కలవచర్ల మల్లయ్య, గూట్ల శంకర్, పంచాయతీ సెక్రటరీ లక్ష్మణ్ బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎఎంసి చైర్మన్ వైనాల రాజుకు పరామర్శ



ముత్తారం, ప్రభాతవార్త:

కమాన్‌పూర్ ఎఎంసి చైర్మన్ వైనాల రాజు తండ్రి సాంబయ్య ఇటీవల మృతి చెందగా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ సోమవారం పరామర్శించారు. ముందుగా సాంబయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వైనాల రాజు, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజన్న, ముత్తారం సింగిల్ విండో అధ్యక్షులు యాదగిరి రావు, ముత్తారం మండలం మైనార్టీ శాఖ అధ్యక్షులు వాజిద్ పాషా తదితరులున్నారు.

నేల ఆరోగ్య పరిరక్షణతోనే సుస్థిర వ్యవసాయం

వ్యవసాయ అధికారి అక్షి త

బుగ్గారం ప్రభాతవార్త

బుగ్గారం మండలం గంగాపూర్ గ్రామంలో నిర్వహించిన ఖిఖేత్ బచావ్ అభియాన్‌ఖి కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులకు వివిధ అంశాల మీద అవగాహన కల్పించారు.భూసార రక్షణ ఎరువుల యాజమాన్యం: రైతులు భూసార పరీక్షలు చేయించుకుని, భూసార ఆరోగ్య కార్డుల ఆధారంగానే ఎరువులను వాడాలి. యూరియా వంటి నత్రజని ఎరువులను మోతాదుకు మించి వాడకుండా, ప్రధాన పోషకాలను సమతుల్యంగా అందిస్తే సాగు ఖర్చులు తగ్గుతాయి.సేంద్రియ ఎరువులు: సేంద్రియ, పచ్చిరొట్ట ఎరువులు మరియు పంట అవశేషాలను నిర్వహించడం ద్వారా నేలలో సేంద్రియ కర్బనం పెరిగి భూసారం మెరుగవుతుంది.పంటల వైవిధ్యీకరణ ఒకే పంటపై ఆధారపడకుండా, వాతావరణం నీటి లభ్యతకు తగినట్లు ప్రత్యామ్నాయ పంటలను పప్పుధాన్యాలు, నూనెగింజలు సాగు చేయడం ద్వారా నష్టభయాన్ని తగ్గించుకోవచ్చు.యాసంగి (రబీ) పంటల ప్రణాళిక !! ఎల్ నినో ప్రభావం: ప్రస్తుత ఎల్ నినో ప్రభావ పరిస్థితులు, వర్షపాత



అంచనాలు, జలాశయాల్లో నీటి నిల్వలు మరియు భూగర్భ జలాల లభ్యతను రైతులు బేరీజు వేసుకోవాలి. నీటి లభ్యతపై స్పష్టత లేకుండా అధిక నీటి అవసరం ఉండే పంటలను సాగు చేస్తే మధ్యలో నీటి కొరత ఏర్పడి దిగుబడులు దెబ్బతినే ప్రమాదం ఉంది. కాబట్టి పొలాలకు అందుబాటులో ఉన్న నీటి పరిమాణాన్ని బట్టి, వర్షాధార లేదా పరిమిత నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో తక్కువ నీటితో సాగు చేయగల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అక్షి త , ఉప సర్పంచ్ గుర్రపు తిరుపతి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్, ఆయిల్ పామ్ ప్రతినిధి రమణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

సామాజిక సేవకుడు ఎడమల భోజేందర్ రెడ్డి

గొల్లపల్లి, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సామాజిక సేవకుడు ఎడమల భోజేందర్ రెడ్డి అన్నారు.గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కార్యక్రమ నిర్వాహకులు నీలి కండువాతో ఆయనను సత్కరించి ఆహ్వానించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మనుషులందరూ సమానమేనని చాటిచెప్పిన అంబేద్కర్, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. యువత సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అట్టడుగు వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని అంబేద్కర్ సూచించారని భోజేందర్ రెడ్డి



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గంగాధర మధుసూదన్, సాతల్ల లక్ష్మణ్, సిరికొండ తిరుపతి, వేల్పుల రాజేష్, మారంపెల్లి రఘుతో పాటు గొల్లపల్లి సర్పంచ్ నల్ల నీరజ, సతీష్ రెడ్డి, శంకర్రావుపేట సర్పంచ్ గోలి గంగారెడ్డి, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం కార్యదర్శి నరసాపురం రవీందర్, శంకర్రావుపేట ఉపసర్పంచ్ గుర్రం రంజిత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి, న్యాయవాది చిర్రా దిలీప్, ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు చెవులమద్ది రమేష్, నాయకులు అవారి చందు, కలకోట సత్యం, వార్డు సభ్యులు చెవులమద్ది లత మల్లేష్, ఎరవేణి రాహుల్, మద్దూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదం అంచున విద్యుత్ స్తంభం!

పెగడపల్లి, ప్రభాతవార్త:

ప్రమాదాలు జరగకముందే అధికారులు అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది. పెగడపల్లి మండల కేంద్రంలోని చెరువు కట్ట నుంచి గోపాలరావుపేటకు వెళ్లే ప్రధాన రహదారిలో పెట్రోల్ బంకు ముందు బ్రిడ్జి సమీపంలో విద్యుత్ స్తంభం పొలాల వైపు తీవ్రంగా ఒరిగి కనిపిస్తోంది. స్తంభం పరిస్థితిని చూస్తే ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న ఈ విద్యుత్ స్తంభం వంగి ఉండటంతో దాని స్థిరత్వంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



స్తంభం మరింత ఒరిగినా, కూలిపోయినా విద్యుత్ తీగల వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. ఈ పరిస్థితిని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే పరిశీలించి, స్తంభం పటిష్టతను తనిఖీ చేసి అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే.. ముందుగానే అప్రమత్తమై ప్రమాదాన్ని నివారించడం మేలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ఘనంగా కోజాగిరి పౌర్ణమి వేడుకలు

నవదుర్గ సేవా సమితి ల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ, సామూహిక సత్యనారాయణ వ్రతం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

ఆశ్వయుజ మాస పౌర్ణమి (కోజాగిరి పౌర్ణమి) సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు రాఘవపట్నం గ్రామంలో ఆలయాల వద్ద పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ, సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించగా, ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు.దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి సమర్పించిన ఓడిబియ్యంతో నవ దుర్గా సేవా సమితి ఆద్వర్యం లో మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.రాఘవపట్నం గ్రామంలో నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో పూజలు జరిపిన అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందజేశారు.మండల కేంద్రంలోని శ్రీ కాలభైరవ సహిత అష్టభుజ దుర్గాదేవి ఆలయంలో కోజాగిరి పౌర్ణమిని పురస్కరించుకుని



సాయంత్రం ప్రత్యేక పూజలు సామూహిక మణిద్వీప వర్ణన పఠించిన అనంతరం తాంబూలంలో పాలు, పాయసం ఉంచి అందులో చంద్రబింబాన్ని దర్శించుకున్న భక్తులు అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.కోజాగిరి పౌర్ణమి సందర్భంగా లక్ష్మీ మ్మదేవి పూజకు విశేష ప్రాధాన్యత ఉందని భక్తులు విశ్వసిస్తారు. ఈ పర్వదినాన పాలలో చంద్రబింబాన్ని దర్శించుకోవడం వల్ల సకల శుభాలు కలిగి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవిస్తారని భక్తుల నమ్మకం.ఈ కార్యక్రమాల్లో భక్తులు, నవదుర్గ సేవా సమితి సభ్యులు,కాల భైరవ ఆలయ కమిటీ సభ్యులు,కార్యక్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఖతార్‌లో అంగరంగ వైభవంగా తెలంగాణ వైభవం

.ప్రభాత వార్త కోనరావుపేట

తెలంగాణ ప్రజా సమితి అధ్యక్షుడు గద్దె శ్రీనివాస్ ఆధ్వర్యంలో దోహాలోని లయోలా ఇంటర్నేషనల్ స్కూల్‌లో తెలంగాణ వైభవం2026 వేడుకలు ఘనంగా జరిగాయి. 2,500 మంది తెలంగాణవాసులు, గల్ఫ్ కార్మికులు హాజరయ్యారు.చిన్నారుల నృత్యాలు, మహిళల ఆటపాటలు, జానపద కళారూపాలు ఆకట్టుకున్నాయి.భారత రాయబారి డా. కె. శ్రీకర్



రెడ్డి, ఆయన సతీమణి ప్రతిమా రెడ్డి, ఐసీసీ ఉపాధ్యక్షుడు శాంతను దేశ్‌పాండే, జానపద గాయకుడు తిరుపతి మాట్ల, సీనియర్ జర్నలిస్ట్ బాలు తదితరులు హాజరయ్యారు.



కోళ్ల ఫారం దుర్వాసనపై ప్రజావాణిలో ఫిర్యాదు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని రాపల్లి గ్రామం అంబేద్కర్ కాలనీలో ఉన్న కోళ్ల ఫారం నుంచి వెలువడుతున్న దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సమస్యను పరిష్కరించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత కాలనీవాసులు సోమవారం మండల కేంద్రంలోని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.కోళ్ల ఫారం నుంచి వెలువడుతున్న దుర్వాసన వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యపై జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో ఇప్పటికే మూడుసార్లు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు గతంలో సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు పేర్కొన్నారు.కోళ్ల ఫారంలో ఉన్న కోళ్లను తొలగించిన అనంతరం తిరిగి కోళ్లను పెంచబోమని ఫారం నిర్వాహకులు హామీ ఇచ్చినప్పటికీ, మళ్లీ కోళ్ల పెంపకం చేపడుతున్నారని కాలనీవాసులు ఆరోపించారు. దీంతో దుర్వాసనతో పాటు ఈగలు, దోమల బెడద పెరిగి, చుట్టుపక్కల నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు.

వాల్మీకి జయంతి సందర్భంగా గాయత్రి యజ్ఞం



ధర్మపురి, ప్రభాతవార్త:

తీగల ధర్మారం గ్రామంలోని శ్రీకృష్ణ గీత ఆశ్రమంలో మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా లోకకల్యాణార్థం గాయత్రి యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ పరమాత్మకు అభిషేకం, తులసి పూజ, గోపూజ నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొన్నారుఈ కార్యక్రమంలో ఆశ్రమ అధ్యక్షుడు వేముల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ జంగిలి ప్రభాకర్,గ్రామానికి చెందిన నాయకులు గంధం రమేష్, వేముల మల్లయ్య, శ్రీ కృష్ణ గీత ఆశ్రమ భక్తులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

పెగడపల్లి, ప్రభాతవార్త:



లింగాపూర్ గ్రామంలోని 9వ వార్డులో తాగునీటి సమస్యతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నూతన బోర్ మోటార్‌ను ఏర్పాటు చేసి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కాశెట్టి వీరేశం మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామపంచాయతీ పాలకవర్గం అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రానున్న రోజుల్లో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలందరూ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గజ్జి రమ తిరుపతి, జేఎల్ఎం రాజేందర్, ఎలక్ట్రీషియన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి....

సోషల్ మీడియా పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలి..
జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్

సుల్తానాబాద్, ప్రభాతవార్త: బాలల హక్కుల పరిరక్షణకు, వారిపై జరిగే లైంగిక నేరాలను అరికట్టేందుకు పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. పాన్ ఇండియా సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అక్టోబరు 26 నుంచి 31 వరకు విద్యార్థినీ విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. 18 ఏళ్లలోపు బాలబాలికలకు ఈ చట్టం వర్తిస్తుందని, చట్టంలోని నిబంధనలు చిన్నారులకు రక్షణ కల్పిస్తాయని వివరించారు.సోషల్ మీడియాతో జాగ్రత్త..బాలికలు సోషల్ మీడియాను ఉపయోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి వారి వలలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే భయపడకుండా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని చెప్పారు. బాలికలకు సమస్యలు ఎదురైనప్పుడు మండల న్యాయ సేవాధికార సంస్థను సంప్రదిస్తే పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, న్యాయవాదులు ఆకారపు సరోత్తం రెడ్డి, బోయిని భూమయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, వేముల స్నేహ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దివాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





ప్రజావాణి అర్జీలను పెండింగ్‌లో పెట్టొద్దు.. సత్వరమే పరిష్కరించాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. తుర్కల మద్దికుంట సర్పంచ్ గోగు రాజయ్య సర్వే నంబర్ 390లో మట్టి తవ్వకాలు, రవాణా అనుమతులు, లీజు పరిమితులపై విచారణ కోరగా ఏడి మైన్స్‌కు చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగపేటకు చెందిన గుర్రం రామస్వామి వ్యవసాయ భూమికి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించాలని కోరగా శ్రీరాంపూర్ తహసీల్దార్‌కు పరిశీలనకు పంపారు. చిన్న బొంకూరుకు చెందిన చింతల చుక్కమ్మ ఇంటి ఖాళీ స్థలం ఆక్రమణ, దొంగ పట్టా ప్రయత్నంపై ఫిర్యాదు చేయగా సుల్తానాబాద్ తహసీల్దార్‌ను విచారణకు ఆదేశించారు. కూనారం గ్రామానికి చెందిన మామిడి రామ్ గృహజ్యోతి పథకం కోసం దరఖాస్తు చేయగా అర్హత పరిశీలించి చర్యలు తీసుకోవాలని శ్రీరాంపూర్ ఎంపీడీవోకు సూచించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో బి. ప్రకాష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



సత్యం, ధర్మానికి వాల్మీకి రామాయణం శాశ్వత మార్గదర్శకం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: ప్రపంచం ఉన్నంతకాలం మహర్షి వాల్మీకి చరిత్ర, ఆయన రచించిన రామాయణం చిరస్థాయిగా నిలిచిపోతాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకల్లో ఆయన, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, పోలీస్ అధికారులు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రామాయణం సత్యం, నీతి, ధర్మం, కర్తవ్యబోధ వంటి విలువలను మానవాళికి అందించిన అమూల్యమైన గ్రంథమని పేర్కొన్నారు. వాల్మీకి బోధనలు సమాజంలో సత్యం, న్యాయం, ధర్మం, సమానత్వం వంటి విలువలను పెంపొందించేందుకు నేటికీ ప్రేరణగా నిలుస్తున్నాయని తెలిపారు. మానవత్వం, సత్యం, ధర్మం వంటి ఉన్నత విలువలను ప్రపంచానికి పరిచయం చేసిన మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన రచనలు నైతిక విలువలు, కర్తవ్యనిష్ఠ, ధర్మబద్ధమైన జీవన విధానానికి మార్గదర్శకంగా నిలుస్తాయని వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కె. శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు గోపి, రాజేంద్ర ప్రసాద్, చంద్రశేఖర్ గౌడ్, శ్రీనివాస్, ఆర్ఐలు దామోదర్, శేఖర్, రమేష్, సీసీ సందీప్, ఎస్సైలు ఉపేందర్, సంతోష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు పీఎం రహత్ పథకంతో నగదు రహిత చికిత్స

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

రూ.1.50 లక్షల వరకు 7 రోజుల వైద్య సేవలు.. 112కు సమాచారం ఇవ్వాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన అర్హులైన బాధితులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రహత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. ప్రమాద బాధితులకు సకాలంలో అత్యవసర వైద్యం అందించి ప్రాణనష్టాన్ని నివారించడంతో పాటు చికిత్స ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని తెలిపారు. మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో పథకం కింద ఎంప్యానెల్ చేసిన 15 ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. అర్హత నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు 7 రోజుల పాటు నగదు రహిత చికిత్స పొందవచ్చని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే సహాయం కోసం 112కు సమాచారం అందించాలని, బాధితులను ఆలస్యం చేయకుండా సమీపంలోని ఎంప్యానెల్ ఆసుపత్రికి తరలించేలా సహకరించాలని కోరారు. వైద్య చికిత్సలో జాప్యం జరగకుండా చూడాలని, పథకం ప్రయోజనాల కోసం ఆసుపత్రి సిబ్బందిని సంప్రదించి అవసరమైన వివరాలు అందించాలని సూచించారు. బాధితుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వైద్య సిబ్బంది సూచనలు పాటించాలని, వారికి సహాయం చేసే సమయంలో మానవతా దృక్పథంతో వ్యవహరించాలని అన్నారు. పోలీస్, వైద్య సిబ్బందికి సహకరిస్తూ పథకంపై ప్రజల్లో అవగాహన పెంచాలని కోరారు. ప్రమాదం తర్వాత సకాలంలో అందించే అత్యవసర వైద్యం ప్రాణాలను కాపాడటంలో కీలకమని, బాధితులను త్వరగా ఆసుపత్రికి చేర్చి అవసరమైన చికిత్స అందేలా చూడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని కమిషనర్ స్పష్టం చేశారు.



జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థి

మల్యాల ,ప్రభాతవార్త:



ఈ నెల 25 న జరిగిన జిల్లా స్థాయి పాఠశాలల అథ్లెటిక్స్ పోటీలలో మల్యాల మండలం తాటిపల్లి గురుకుల పాఠశాల లో 9వ తరగతి విద్యార్థి జి. హారిక అండర్ 14 విభాగంలో 400 మీటర్లు,600 మీటర్లలో ప్రథమ స్థానాలు సాధించి రెండు బంగారు పత కాలను సాధించిందని గురుకుల పాఠ శాల ప్రిన్సిపాల్ మానసతెలిపారు. కాగా, మెడల్స్ సాధించిన విద్యార్థి ఈ నెల 27 న కరీంనగర్ లో జరిగే ఉమ్మ డి కరీంనగర్ జిల్లా అథ్లెటిక్ పోటీలలో పాల్గొననున్నట్లు ,ఈ సందర్భంగా విద్యార్థిని ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు,



కొండగట్టులో 46కు చేరిన గిరి ప్రదక్షిణ

మల్యాల, ప్రభాతవార్త ;

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రతి పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న గిరి ప్రదక్షిణ కార్యక్రమం సోమవారం 46 కు చేరింది, ఈ సందర్భంగా ఉదయం 5 గంటల నుండి వేలాది మంది భక్తులు స్థానిక కొండగట్టు దిగివ స్టేజి వద్ద గల హనుమాన్ విగ్రహం నుండి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించారు, కార్యక్రమంలో చిలుకూరి బాలాజీ అర్చకులు సురేష్ ఆత్మారాం ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన వేలాదిమంది భక్తులు పాదయాత్ర లో పాల్గొని జై శ్రీరామ్,,,,, జై హనుమాన్,,,,, రామ లక్ష్మణ జానకి,,,,, జై బోలో హనుమాన్ కి,,,,,, నామస్మరణలతో కొండపైకి చేరుకొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, కార్యక్రమంలో మండలానికి చెందిన నాయకులతోపాటు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు ,హనుమాన్ దీక్షపరులు పాల్గొన్నారు,

రామాయణ విలువలు కుటుంబ వ్యవస్థకు బలాన్నిస్తాయి

కలెక్టర్ కోయ శ్రీహర్షలెక్టరేట్‌లో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: మహాకవి వాల్మీకి జీవితాన్ని, ఆయన రచనలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఉన్నత విలువల స్థాపనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన వాల్మీకి జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి పాల్గొని మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ హైందవ ధర్మంలో విశిష్ట స్థానం కలిగిన రామాయణాన్ని రచించిన వాల్మీకి, ఆ గ్రంథం ద్వారా ఆదర్శ జీవనం, మానవ సంబంధాలు, కుటుంబ విలువలను ప్రజలకు తెలియజేశారని వివరించారు. రామాయణంలోని బోధనలు కుటుంబ వ్యవస్థ పటిష్టతకు దోహదపడుతున్నాయని, వసుధైక కుటుంబం అనే భావనకు కూడా ఈ ఇతిహాసం అనుసంధానమై ఉందని పేర్కొన్నారు. మహాకవి జయంతిని పండుగలా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎం. రవీందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, బీసీ సంఘాల నాయకులు, ఇతరులు పాల్గొన్నారు.



ఎల్ 21 కాలువ రద్దు చేయాలని రైతుల ఆవేదన

వాటర్ ట్యాంక్ ఎక్కి చావే శరణ్యం అంటూ నిరసన

చిగురుమామిడి, ప్రభాత వార్త

:చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం లో నుండి వెళ్తున్న ఎల్ 21 కాలువ గురించి గతంలో 2024 లో దీనికోసం ధర్నా చేసి నిరసన చెయ్యడం జరిగింది. ఈ కాలువ మొత్తం ఇళ్లస్థలాల భూమి మీదుగా వెళ్తుందని, దాదాపు కిలోమీటర్ పరిధి వరకు వెళ్తుందని బాధితులు అంటున్నారు.అదే విధంగా ఒకే రైతు భూమి లో నుండి మూడు వైపులా కాలువ వెళ్లడం వలన ఎక్కువ మొత్తం లో భూమి పోవడంతో మేము ఎక్కువగా నష్టపోతున్నాం అంటూ సుందరగిరి గ్రామం లోని వాటర్ ట్యాంక్ ఎక్కి, చావే శరణ్యం అంటూ క్రిమిసంహారక మందు డబ్బాలతో బాధితులు నిరసన వ్యక్తం చేశారు. వెంటనే సుందరగిరిలోని ఎల్ 21 కెనాల్ ను రద్దు చేయాలని సదరు బాధిత రైతులు డిమాండ్ చేశారు.సమాచారం



తెలుసుకున్న తహసీల్దార్ కనుకయ్య, ఎస్సై జగదీశ్వర్, సర్పంచ్ జంగ శిరీష సంఘటన స్థలం చేరుకొని వాటర్ ట్యాంక్ ఎక్కిన రైతుల నిరసన కు గల కారణాలు తెలుసుకొని ఎల్ 21 కాలువకు సంబంధించి రైతులు కోరిన విధంగా అంశం పై కలెక్టర్ కు నివేదిక తయారు చేసి పంపిస్తాము అని తహసీల్దార్ హామీ ఇవ్వడం తో సమస్య తాత్కాలికంగా సద్దుమణిగింది. దీంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో రైతులు మంతెన శంకర్ బాబు, మహేందర్, శ్రీనివాస్, జేరిపోతుల రవి వర్మ, జీల సంపత్, ధనేందర్, ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న దళితబంధు నిధులు విడుదల చేయాలి

ముత్తారం, ప్రభాతవార్త:

దళితబంధు రెండో విడత లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న రూ. 2 లక్షల నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి ఆదుకోవాలని దళితబంధు సాధన సమితి నాయకులు విజ్ఞప్తి చేశారు. సోమవారం రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ దళిత బంధు అధ్యక్షుడు గద్దల శంకర్, మంథని డివిజన్ అధ్యక్షుడు ఊట్ల శ్రీను ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండో విడతలో ఎంపికైన లబ్ధిదారులు పథకం ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఆశిస్తున్నప్పటికీ నిధులు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న నిధులు విడుదల చేయాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే వరకు పోరాటం ఆపబోమని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దుబాసి శీను,



కల్లపల్లి రాజేందర్, వడ్డేపల్లి రమేష్, మెట్టు రాములు, మద్దెల దివాకర్, గద్దల ఓదెలు, శనివారం నరేష్, శనిగరం ప్రవీణ్, నల్లాల లక్ష్మి , మల్లేష్, రామగల రాకేష్, రత్నం రమేష్, పాల రాజేష్, మొగిలి, మేదరి మంగమ్మ, అగ్గిమల్ల నరసయ్య, చిప్పకుర్తి అరుణ్ కుమార్, మెరుగు కుమార్, బందెల శ్రీనివాస్, దాసరి ప్రసాద్, ఖమ్మంపల్లి గట్టయ్య, సాగర్, రేణిగుంట్ల సమ్మయ్య, నక్క శంకర్, రాయమల్లు, కాల్వల సంతోష్, తోకల సతీష్ తదితర నాయకులు, లబ్ధిదారులున్నారు.

రామగిరి ఖిల్లా ట్రెక్కింగ్ చేసిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ

10 కిలోమీటర్లు కాలినడకన రామగిరి ఖిల్లా సందర్శ

నాలుగు గుట్టలు అధిరోహించి రాములవారి, శివాలయాల దర్శనం

రామగిరి ఖిల్లాకు రోప్‌వే మంజూరు తో పర్యాటక అభివృద్ధికి బాటలు

రామగిరి ప్రభాతవార్త

చారిత్రక రామగిరి ఖిల్లాకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. రామగిరి ఖిల్లా అభివృద్ధి, పర్యాటక రంగం విస్తరణకు కృషి చేస్తున్న ఎంపీ వంశీ కృష్ణ సోమవారం రామగిరి ప్రాంతంలో సుమారు 10 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి, ఖిల్లా పూర్తి ప్రాంతాన్ని సందర్శించారు.ఏడు గేట్లు దాటి, రెండు సరస్సులను అధిగమించి, నాలుగు గుట్టలను అధిరోహిస్తూ అత్యంత సాహసోపేతంగా ఖిల్లా పైభాగానికి చేరుకున్న ఎంపీ వంశీకృష్ణ అక్కడి శివాలయం, శ్రీరామచంద్ర స్వామి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామగిరి ఖిల్లాలోని చారిత్రక కట్టడాలు, పురాతన ఆలయాలు, ప్రకృతి అందాలను స్వయంగా పరిశీలించారు.రామగిరి ఖిల్లాకు రోప్‌వే.. పర్యాటక అభివృద్ధికి కొత్త ది!రామగిరి ఖిల్లా పర్యాటక అభివృద్ధికి కీలకమైన రోప్‌వే ఏర్పాటుకు కేంద్ర స్థాయిలో కృషి చేసి నిధుల మంజూరుకు చొరవ తీసుకోవడం ద్వారా ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఈ ప్రాంత అభివృద్ధిపై తన నిబద్ధతను చాటుకున్నారు.రోప్‌వే అందుబాటులోకి వస్తే పర్యాటకులు ఖిల్లాను సందర్శించడం మరింత సులభతరం కానుంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, పిల్లలు సైతం చారిత్రక ఖిల్లాను సులభంగా సందర్శించే అవకాశం కలుగుతుంది. దీంతో మంథని ప్రాంతానికి పర్యాటక రంగంలో ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది.ట్రెక్కింగ్ చేసిన వంశీకృష్ణ.. యువతకు సవాల్..



విజేతకు వన్‌ప్లస్ ఫోన్ గిఫ్ట్రామగిరి ఖిల్లాలో సుమారు 10 కిలోమీటర్ల మేర సాహసోపేతంగా ట్రెక్కింగ్ చేసిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ యువతకు స్ఫూర్తినిస్తూ ట్రెక్కింగ్ సవాల్ విసిరారు. యువతలో సాహస క్రీడలు, ఫిట్‌నెస్ పట్ల ఆసక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ సవాల్‌ను ముందుకు తీసుకువచ్చారు. ఈ సవాల్‌లో విజేతగా నిలిచిన వారికి వన్‌ప్లస్ ఫోన్‌ను బహుమతిగా అందించనున్నట్లు ప్రకటించారు.చారిత్రక సంపదకు కొత్త వెలుగు.. పర్యాటక అభివృద్ధికి కొత్త దారి!రామగిరి ఖిల్లా తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. ఇక్కడి పురాతన ఆలయాలు, కోట నిర్మాణాలు, ప్రకృతి అందాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయం.రాములవారి దర్శనం నుంచి ఖిల్లా పైభాగంలోని శివాలయం, శ్రీరామచంద్ర ఆలయాల సందర్శన వరకు సాగిన ఎంపీ పర్యటన రామగిరి ప్రాంత అభివృద్ధిపై ఆయన చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనంగా నిలిచింది.రామగిరి ఖిల్లాకు ప్రపంచస్థాయి గుర్తింపు.. మంథని ప్రాంతానికి పర్యాటక వైభవం తీసుకురావడమే లక్ష్యంగా ఆయన ముందుకు సాగుతున్నారు.

దళితుల సమస్యల పరిష్కారమే దీనబంధు దర్బార్ లక్ష్యం

గాంధీభవన్‌లో వినతులు స్వీకరించిన డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త

: దళితుల సమస్యల పరిష్కారమే దీనబంధు దర్బార్ ప్రధాన లక్ష్యమని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో దీనబంధు దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. దళితులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, ముఖ్యంగా భూ సమస్యలు చాలావరకు పరిష్కారానికి నోచుకోవడం లేదని అన్నారు. దళితులకు చెందిన వందలాది ఎకరాల భూములు అన్యాక్రాంతానికి గురయ్యాయని, లిడ్‌క్యాప్ భూముల ఉదంతమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.దీనబంధు దర్బార్‌ను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తూ దళితుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. దళిత జాతికి సేవ చేసే అవకాశాన్ని



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తనకు కల్పించారని, ఈ అవకాశాన్ని అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువచ్చేందుకు దీనబంధు దర్బార్‌ను వేదికగా ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రజల నుంచి స్వీకరించిన వినతుల్లోని అంశాలను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.

ముత్తారం తహశీల్దార్‌గా ఎం.ఆంజనేయులు బాధ్యతల స్వీకర

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండల నూతన తహశీల్దార్‌గా ఎం.ఆంజనేయులు సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి మంథని ఆర్డీఓ కార్యాలయానికి డిఎఓగా బదిలీ అయ్యారు. దీంతో ఆయన స్థానంలో మంథని ఆర్డీఓ కార్యాలయంలో డిఎఓ పని చేస్తున్న ఆంజనేయులును ఉన్నతాధికారులు ముత్తారం తహశీల్దార్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో బాధ్యతలు స్వీకరించారు. నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులుకు రెవెన్యూ సిబ్బంది పూలబొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంపీ వంశీకృ

మంథని రూరల్ ప్రభాతవార్త:



పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సోమవారం మంథని పట్టణంలో పలు మృతుల కుటుంబాలను పరామర్శించారు. సీనియర్ జర్నలిస్ట్ పోతరాజు సమ్మయ్య తల్లి వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అలాగే సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామకుమార్ తండ్రి తిరుమలయ్య కూడా ఇటీవల మృతి చెందడంతోవిషయం తెలుసుకున్న ఎంపీ వంశీకృష్ణ వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలిపి, ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వెంకటమ్మ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల విచారణ వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు, మాల సంఘం నాయకులు ఎడ్ల కిష్టయ్య ఉన్నారు.

సాదా బైనామా భూములపై అర్హులైన రైతులకు న్యాయం చేస్తా

ముత్తారం తహసీల్దార్ ఆంజనేయులు



భూ రీ సర్వే, రెవెన్యూ సేవలపై రైతులకు సూచనలు

ముత్తారం, ప్రభాతవార్త:

సాదా బైనామా భూములకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని ముత్తారం తహసీల్దార్ ఆంజనేయులు స్పష్టం చేశారు. సోమవారం ఆయన ముత్తారం తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా మంథని ఆర్డీఓ కార్యాలయంలో డీఈఓగా విధులు నిర్వహిస్తున్న అంజయ్య ముత్తారంకు బదిలీ కాగా, ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన మధుసూదన్ రెడ్డి మంథని ఆర్డీఓ కార్యాలయానికి డీఈఓగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ భూముల రీ సర్వే ప్రక్రియపై రైతులు అవగాహన పెంచుకోవాలని, తమ భూములకు సంబంధించిన రికార్డులు, సర్వే నంబర్లు, ఇతర వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారం కోసం అవసరమైన పత్రాలతో రెవెన్యూ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. సాదా బైనామా భూముల దరఖాస్తులను నిబంధనల మేరకు పరిశీలించి అర్హులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలకు రెవెన్యూ సేవలను పారదర్శకంగా అందిస్తూ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. నూతన

సింగరేణిలో దీర్ఘకాలంగా ఒకే స్థానాల్లో ఉన్న అధికారులను బదిలీ చేయాలి

పర్చేస్ డిపార్ట్మెంట్ కొనుగోళ్లపై సమగ్ర విజిలెన్స్ విచారణ జరపాలి
బిజెపి జిల్లా నాయకుడు మొలుమూరి శ్రీనివాస్
రామగిరి ప్రభాతవార్త



సింగరేణిలో దీర్ఘకాలంగా ఒకే స్థానంలో ఉన్న అధికారులను వెంటనే బదిలీ చేయాలని అలాగే పర్చేస్ డిపార్ట్మెంట్ కొనుగోళ్లపై సమగ్ర విజిలెన్స్ విచారణ జరపాలని బిజెపి జిల్లా నాయకుడు మోలుమూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి పెరగాలంటే కేవలం కార్మికులపై ఒత్తిడి పెంచడం కాదు, పరిపాలనలో పారదర్శకత, అధికారుల జవాబుదారీతనం కూడా పెరగాలనీ,దీర్ఘకాలంగా ఒకే స్థానాల్లో పనిచేస్తున్న అధికారులను నిబంధనల ప్రకారం బదిలీ చేసి, సమర్థవంతమైన పాలనకు మార్గం సుగమం చేయాలనిముఖ్యంగా పర్చేజ్ డిపార్ట్మెంట్లో కొనుగోళ్లు, టెండర్లు, కాంట్రాక్టులు, ధరల నిర్ణయం తదితర అంశాల్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై సింగరేణి విజిలెన్స్ విభాగం ఎందుకు సమగ్ర విచారణ చేపట్టడం లేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయనీ ఈ ఆరోపణల్లో వాస్తవం ఎంత ఉందో తేల్చాల్సిన బాధ్యత విజిలెన్స్ అధికారులదేననిసింగరేణిలో విజిలెన్స్ విభాగం నిజంగా స్వతంత్రంగా పనిచేస్తోందా లేక అవకతవకలపై చూసీచూడనట్లు వ్యవహరిస్తోందా ఈ ప్రశ్నలకు యాజమాన్యం స్పష్టమైన సమాధానం చెప్పాలన్నారు.సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి, దీర్ఘకాలిక పోస్టింగ్లపై సమీక్ష నిర్వహించాలని కొనుగోళ్లు, టెండర్లపై స్వతంత్ర ఆడిట్తో పాటు అవసరమైతే ఉన్నతస్థాయి విజిలెన్స్ విచారణ చేపట్టి, తప్పు చేసినవారు ఎవరైనా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలనీ విచారణ ఫలితాలను ప్రజలకు వెల్లడించి సింగరేణి ప్రజల ఆస్తి, కార్మికుల చెమటతో నడిచే సంస్థ అవినీతి ఆరోపణలపై మౌనం వహించడం సరికాదని నిజాలను వెలికి తీయడమే యజమాన్యం బాధ్యత అని ఆయన హితవు పలికారు.

సెంటినరీ కాలనీ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా బైరి శంకర్ ఏకగ్రీవ ఎన్నిక

రామగిరి ప్రభాతవార్త



సెంటినరీ కాలనీ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా బైరి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన సంఘం నూతన కమిటీ ఎన్నికల్లో ఆయనను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల కార్యక్రమాన్ని రామగిరి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బండారి సదానందం, ఉపాధ్యక్షులు చిలువేరు స్వామి, ప్రధాన కార్యదర్శి ఆడెపు వైకుంఠం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య, రామగిరి మండల గౌరవ అధ్యక్షులు ఏల్లే రామ్మూర్తి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బైరి శంకర్ మాట్లాడుతూ, తన ఎన్నికకు సహకరించి, తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన పద్మశాలి కులబంధువులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి, పద్మశాలి కులబంధువుల ఐక్యతకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అందరినీ కలుపుకొని సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు .సెంటినరీ కాలనీ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా బైరి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో పద్మశాలి కులబంధువులు, సంఘం నాయకులు పలువురు ఆయనను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

రామగిరి ఖిల్లా పర్యాటక అభివృద్ధికి రూ.7.5 కోట్లు.

. 7 దర్వాజాల మీదుగా ఖిల్లాపైకి ట్రెక్కింగ్ చేసిన ఎంపీ వంశీకృ..
2.1 కిలోమీటర్ల రోప్‌వే నిర్మాణానికి కేంద్రం అనుమతులు
రామగిరి ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ రామగిరి ఖిల్లాను సోమవారం సందర్శించారు. బేగంపేట నుంచి ఏడు దర్వాజాల మీదుగా సుమారు ఏడున్నర కిలోమీటర్లు కాలినడకన కొండపైకి ట్రెక్కింగ్ నిర్వహించి, రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాముని దర్శించుకుని హనుమంతుడి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పార్లమెంటు వేదికగా పెద్దపల్లి జిల్లా పర్యాటక అభివృద్ధి కోసం తాను చేసిన ప్రయత్నాలు ఫలించాయని తెలిపారు. కేంద్రం మంజూరు చేసిన రూ.12 కోట్లలో రూ.7.5 కోట్లు రామగిరి ఖిల్లా పర్యాటక అభివృద్ధికి కేటాయించిందని, 2.1 కిలోమీటర్ల రోప్‌వే నిర్మాణానికి అనుమతులు ఇచ్చిందని వెల్లడించారు. అంతేకాకుండా రామగిరి ఖిల్లా వద్ద పర్యాటకులకు మౌలిక వసతులు కల్పించేందుకు రూ.2.5 కోట్ల నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. రామగిరి ఖిల్లాను జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, దీనివల్ల మంథని ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. యువతను పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములను చేసేందుకు అక్టోబర్ 26 నుంచి నవంబర్ 25 వరకు ప్రత్యేక పోటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కాలంలో యువత రామగిరి ఖిల్లాపైకి ట్రెక్కింగ్ చేసి, హనుమంతుడిని దర్శించుకున్న అనంతరం సోషల్ మీడియాలో తనను ట్యాగ్ చేయాలని సూచించారు. పాల్గొన్న వారిలో ఎంపికైన విజేతకు వన్‌ప్లస్ ఫోన్ బహుమతిగా అందజేస్తామని ప్రకటించారు. పెద్దపల్లి జిల్లా అభివృద్ధికి పార్లమెంటు వేదికగా పలుమార్లు కేంద్ర ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్లినట్లు పేర్కొన్న ఎంపీ, తాడిచర్ల గనికి సంబంధించిన అంశంలోనూ సింగరేణికి కేటాయింపులు జరిగేలా కృషి చేసినట్లు తెలిపారు.

జమ్మికుంటలో కాటన్ మిల్లు యజమాని బరితెగింపా

?మార్కెట్ చైర్మన్‌కే సవాల్..“నీతో నాకేం కాదు” అంటూ వ్యాఖ్యలు
!జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:



మార్కెట్ అధికారుల తనిఖీలంటే లెక్కలేదా.. ? బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌కే ఎదురు తిరిగే ధైర్యమా? కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని నరసింహ కాటన్ మిల్లులో వెబ్రిడ్జి కాంటా విషయంలో తనిఖీకి వెళ్లిన మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్నసదానందం కు మిల్లు యజమాని నుంచి ఎదురైన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.వెబ్రిడ్జి కాంటా విషయంలో తనిఖీ చేసేందుకు వెళ్లిన మార్కెట్ చైర్మన్‌తో మిల్లు యజమాని ఆకుల రాజయ్య వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. ఈ క్రమంలో“ఈలాంటి చైర్మన్ లను ఎంతోమందిని చూశాను.. నీతోటి నాకేం కాదు” అంటూ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. అధికారిక తనిఖీలకే విలువ లేకపోతే నిబంధనలు అమలు చేసేదెవరు..? తనిఖీకి వెళ్లిన ప్రజాప్రతినిధికి ఇలాంటి మాటలు ఎదురవడం వెనుక అసలు కారణమేంటి.. ? వెబ్రిడ్జి కాంటా విషయంలో ఏమైనా అక్రమాలు ఉన్నాయా? లేక తనిఖీని అడ్డుకునే ప్రయత్నం జరిగిందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.మార్కెట్ వ్యవస్థలో పారదర్శకతను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. ఈ ఘటనపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. తనిఖీ సందర్భంగా నిజంగా ఏం జరిగింది? మిల్లు యజమాని వ్యాఖ్యలపై మార్కెట్ శాఖ ఎలాంటి చర్యలు తీసుకుంటుంది? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది

జేఎన్‌టీయూలో ప్రశాంతంగా టీజీపీఎస్సీ పరీక్షలు

పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన డీసీపీ రాంరెడ్డి
రామగిరి ప్రభాతవార్త



మంథని జేఎన్‌టీయూ కళాశాలలో సోమవారం నిర్వహించిన టీజీపీఎస్సీ అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ), ఎన్విరాన్‌మెంట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పరీక్షా కేంద్రాన్ని డీసీపీ రాంరెడ్డి, ఏసీపీ మడత రమేష్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లను సమీక్షించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని సీఐ స్వామి,రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్,సిబ్బంది పాల్గొన్నారు.



నేటి నీటి పొదుపే.. రేపటి భవితకు మదుపు

బిసి జేఏసీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవక భూగర్భ జలాలు అడుగంటుతున్న తరుణంలో, ప్రతి నీటి బొట్టునూ పొదుపుగా వాడుకోవాలని హుజురాబాద్ నియోజకవర్గ బిసి జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రానున్న వేసవిలో తీవ్ర నీటి ఎద్దడి పొంచి ఉన్న నేపథ్యంలో నీటిని వృథా చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. నీటిని పొదుపు చేయడంతో పాటు వర్షపు నీటిని ఒడిసిపట్టాలని, అధిక సంఖ్యలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని వారు కోరారు. నీరు, చెట్లు లేనిదే జీవ మనుగడ లేదని, భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. “నీటిని కాపాడుదాం చెట్లను పెంచుదాం“ అనే నినాదంతో తెలంగాణను పచ్చగా మార్చేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వన్నాల శివాజీ, బిసి జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్ (ఈవిఎస్), ఉపాధ్యక్షులు మామునూరి ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి కుమార్, నాయకులు గొరై చిరంజీవి, కే. ఆదామ్, కుడికాల ప్రభాకర్, పిట్ట శ్రీనివాస్, తూముల రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో !! 14 దరఖాస్తులు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 14 దరఖాస్తులు ప్రజలు అధికారులకు అందజేశారు. ఇందులో రెవిన్యూ 8 దరఖాస్తులు, మున్సిపాలిటీ 5, పంచాయతీరాజ్ రోడ్లు, భవనాల శాఖ కు 1 దరఖాస్తు వచ్చాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జక్కని నరేందర్ , కమిషనర్ బి. కిషన్, మండల పరిషత్ సూపరింటెండెంట్ వేణుగోపాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భూ హద్దుల పరిష్కారానికి భూ భారతి సర్వే....రైతులు సద్వినియోగం చేసుకోవాలి

వీణవంక, ప్రభాతవార్త:

భూహదు ల పరిష్కారానికి భూ భారతి సర్వే నిర్వహించబడుతుంద నీ,దీనిని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని మండల తహసిల్దార్ ముద్దసాని రమేష్,ల్యాండ్ అండ్ సర్వేయర్ సహాయక సంచాలకుడు కిషన్ రావు లు అన్నారు.సోమవారం వీణవంక మండలము లో నీ కనవర్తి,పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో భూ సర్వే పై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సతీష్,సర్పంచులు మహాకళ ఉమా,గజ్జెల మొగిలయ్య తో వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తల్లి దండ్రులను గెంటేసిన కొడుకు

ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్.

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..: జగిత్యాల జిల్లా కేంద్రంకు చెందిన కురనాల వెంకటయ్య (78),కమలమ్మ (75) అనే వృద్ధ తల్లి దండ్రులను కన్న కొడుకు గంగాధర్ కోడలు నర్మదలు ఆదివారం రాత్రి గొడవ పెట్టుకొని బల వంతంగా ఇంట్లోంచి గెంటి వేశారు. ధీంతో సదరు వృద్ధ తల్లి దండ్రులు సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్ర యించాడు. తన ఇంటిలో రాత్రి ఆశ్రయమిచ్చి సోమవారం ఉదయమే హరి అశోక్ కుమార్, వారి అసోసియేషన్ ప్రతినిధులతో ఆ వృద్ధ తల్లి దండ్రులను వారి ఇంటికి తీసుకెళ్లి తండ్రి పేరిట ఉన్న ఇల్లును, భూములను పట్టా చేయించుకొని పోషించక భార్య చెప్పుడు మాటలు విని గెంటే సిన విషయం లో తీవ్రంగా మంలించారు.వృద్ధ తల్లి దండ్రుల సంరక్షణ చట్టం ప్రకారం ఆ ఇల్లు, భూములు మళ్ళీ తండ్రి పేరిట కలెక్టర్ కు ఫిర్యాదు చేసి పట్టా మార్పు చేయిస్తామని, 6 మాసాల జైలు శిక్ష పడుతుందని కొడుకు, కోడలును హెచ్చరించారు. కౌన్సిలింగ్ మేరకు ఇక ముందు వెళ్ళ గొట్టమని, పోషణ,, వైద్య ఖర్చులు పెడుతూ సంరక్షిస్తామని వారి బంధువుల సాక్షులుగా నోటరీ అఫిడవిట్ రాసిచ్చి ఆ తల్లి దండ్రుల కు క్షమాపణ చెప్పి వారి ఇంట్లోకి తీసుకెళ్లారు.ఈ కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తో పాటు ప్రతినిధులు పి. సి. హన్మంత్ రెడ్డి, గౌరి శెట్టి విశ్వనాతం, బొల్లం విజయ్, వెల్ముల ప్రకాష్ రావు,,ఎం. డి. యాకూబ్, కరుణ, విజయలక్ష్మి పాల్గొన్నారు

జిల్లాలో 30 జాతీయ యువజన దినోత్సవ వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో 30వ జాతీయ యువజన దినోత్సవం 2027 మరియు ఖివిక్సిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌ఖి వేడుకల సందర్భంగా జిల్లా స్థాయి యువజన సాంస్కృతిక పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా యువజన,క్రీడల అధికారి డాక్టర్ కోరుకంటి రవి కుమార్ తెలిపారు.భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో ఈ పోటీలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జగిత్యాలలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో నవంబర్ 11న బుధవారం ఉదయం నుంచి ఈ పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు.15 నుంచి 29 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ యువకులు ఈ పోటీలలో పాల్గొనడానికి అర్హులని పేర్కొన్నారు.జానపద నృత్యం, జానపద గీతం,పెయింటింగ్,ఇంగ్లీష్ లేదా హిందీ మాధ్యమాలలో వీధి నాటకం,కవిత్వం రాయడం వంటి అంశాలలో పోటీలు జరుగుతాయి. జానపద నృత్యం,పాటల విభాగంలో బృందానికి 7 మంది కళాకారులతో పాటు 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల ముగ్గురు సహాయక సిబ్బందికి మాత్రమే అనుమతి ఉంటుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు నవంబర్ 9వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.పూర్తి వివరాలు నమోదు కోసం పని దినాలలో జగిత్యాలలోని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం గది సంఖ్య 114లో ఉన్న జిల్లా యువజన,క్రీడల శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన వివరించారు.

మహనీయుడు శ్రీ వాల్మీకి మహర్షి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రపంచానికి ధర్మం, న్యాయం, సత్యం, సేవా మార్గాలను చాటిన శ్రీ రామాయణ మహాకావ్య రచయిత, ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగాజిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ ఆ మహనీయుని చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ మాట్లాడుతూ ఇతిహాస రామాయణ మహాకావ్యాన్ని గ్రంథం రూపంలో మానవాళికి అందించిన మహనీయుడు మహర్షి. అన్నదమ్ముల బంధాన్ని, ఇచ్చిన మాటకు కట్టుబడే విధానం, గురు భక్తి లాంటి ఆచరనీయమైన పద్ధతులను రామాయణం ద్వారా రచించారని గుర్తు చేశారు.ఈరోజు శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా, మనకు జీవిత పాఠాలను నేర్పిన రామాయణాన్ని గుర్తు చేసుకోవాలి అని పేర్కొన్నారు.శ్రీ వాల్మీకి రచించిన రామాయణం, చెడు మీద మంచి విజయం సాధిస్తుందన్న సందేశాన్ని అందిస్తుంది అని అన్నారు.ఇది కేవలం ఒక కథ మాత్రమే కాదు, ధర్మం, నీతి, స్నేహం, కుటుంబ విలువలను మనకు నేర్పే ఒక అద్భుత పాఠంలా ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జగిత్యాల ఆర్థివో మధు సుధన్, బిసి వెల్ఫెర్ అధికారి జయ రాజ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.నూతనంగా అందుబాటులోకి వచ్చిన పంచాయతీ భవనం ద్వారా ప్రజలకు స్థానికంగానే మెరుగైన పరిపాలనా సేవలు అందుతాయని పేర్కొన్నారు.రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే పరిమితమని,అభివృద్ధి అనేది నిరంతరం సాగే ప్రక్రియ అని స్పష్టం చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో పేద ప్రజల సొంతింటి కల నెరవేరు తుందన్నారు. ముందున్న రోజుల్లో ఖిఎల్ నినోఖి పరిస్థితి తీవ్రరూపం దాల్చి ఖిసూపర్ ఎల్ నినోఖిగా మారే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండి నీటిని,విద్యుత్‌ను ఎంతో పొదుపుగా వినియోగించు కోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.మారుతున్న వాతావరణ పరిస్థి తులకు అనుగుణంగా రైతులు ఆరుతడి పంటల సాగు వైపు దృష్టి సారించాలని సూచించారు.రైతుల పంట ఉత్పత్తుల విక్రయ ప్రక్రియలోగానీ, విద్యుత్ సరఫరా విషయంలోగానీ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్య,ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి,ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కొలుగూరి దామోదర్ రావు, ఉపసర్పంచ్ లక్ష్మణ్,ఎంపీడీఓ రమాదేవి, ఎంఆర్ఓ హకీం,ఎంపీఓ రవి బాబు,ఏఈ విజయ్,మాజీ సర్పంచ్ అంకం సతీష్, నాయకులు పెండెం రాములు,నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం, వార్డు సభ్యులు,స్థానిక నాయకులు,కార్యకర్తలు,పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

అంతర్గం గ్రామంలో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామంలో వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకల్లో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన ఆయన, నియోజకవర్గ ప్రజలందరికీ వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, పవిత్ర రామాయణాన్ని సామాన్య ప్రజలకు సైతం సులభంగా అర్థమయ్యే రీతిలో రచించిన మహర్షి వాల్మీకి జీవితం ఈ సృష్టి ఉన్నంత కాలం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొన్నారు.ఆయన కీర్తిప్రతిష్టలను స్మరించుకోవడం మన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, మన ధర్మాన్ని మనం కాపాడుకుంటూనే ఇతర మతాలను గౌరవించాలని పిలుపునిచ్చారు.బ్రిటీష్ వారి పాలనలో మన సంస్కృతి,సంప్రదాయాలు, ప్రాచీన గ్రంథాలను కనుమరుగు చేసే ప్రయత్నం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో వాల్మీకి ఆలయ నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఇదే క్రమంలో మానవతా దృక్పథాన్ని చాటుకున్న ఎమ్మెల్యే,తీవ్రమైన మెదడు నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆర్థిక స్తోమత లేక ఇబ్బందిపడుతున్న గ్రామానికి చెందిన మండల దేవయ్య ఆరోగ్య పరిస్థితిని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకుని తక్షణమే స్పందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2.50 లక్షల విలువైన ఎల్ఓసి పత్రాన్ని బాధితునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోముల రమ్య శేఖర్ రెడ్డి,ఉప సర్పంచ్ బాలు గౌడ్,మాజీ సర్పంచులు నక్కల రవీందర్ రెడ్డి,బోనగిరి నారాయణ,ఏఎంసి డైరెక్టర్ రాజి రెడ్డి,ప్యాక్స్ డైరెక్టర్ రాజయ్య,మాజీ ఎంపీటీసీ ఎల్లాల రాజిరెడ్డి,నాయకుడు అరుణ్,వాల్మీకి బోయ సంఘం సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

పలు సమస్యలపై వినతులు స్వీకరించిన

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య 45



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూజిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు .ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పట ికప్పుడు పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 45 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ, డిఆర్ఓ కె. వై ప్రసాద్, ఆర్డీవో లు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదల పాలిట వరం

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: సీఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదల పాలిట వరంఎన్ అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు జగిత్యాల పట్టణం 14వ వార్డుకు చెందిన గజ్జెల అపర్ణకు రూ.1.89లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. జగిత్యాల పట్టణం 14వ వార్డుకు చెందిన గజ్జెల అపర్ణకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.1,87,000 విలువైన చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అపర్ణ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. అవసరమైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, కౌన్సిలర్ బొల్లారపు స్వప్న గిరిధర్, ఆకుల తిరుపతి, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

